ప్రభాత కిరణమ్
సత్యానికి వారధి
PRGI REGD NO.: TGTEL/26/A4986
పక్కా తెలుగు
5 DOTS NETWORK
మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 31 | శనివారం 25-07-2026 | పేజీలు : 8 | వెల : రూ. 4/- www.prabhathakiranam.com
Medchal Malkajgiri | Volume : 1 | Issue : 31 | Saturday 25-07-2026 | Pages : 8 | Price : Rs. 4/- Circulated to Telangana Published from Medchal Malkajgiri



# వాట్ నెక్స్ట్

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడు

- 6లో...


స్పష్టం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు
రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదు
జంతర్ మంతర్ నుంచి కదిలేదు లేదు
తేల్చి చెబుతున్న కాక్రోచ్ పార్టీ నేతలు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయరు... ఉద్యమం ఆగదు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఇదే తుది నిర్ణయమని తేల్చి చెబుతున్నాయి. మరోవైపు "మంత్రి పదవి వీడే వరకు జంతర్ మంతర్ ఖాళీ కాదు" అంటూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తున్నారు. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది... ఇప్పుడు ఏం జరుగుతుంది? ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందా? ఉద్యమం తీవ్రరూపం దాల్చితే ప్రతిపక్షాలు మరింత దూకుడు పెంచుతాయా? ఇప్పటికే విద్యార్థుల ఆగ్రహం దేశవ్యాప్తంగా చర్చగా మారింది. పార్లమెంట్ ముట్టడి, పోలీసు చర్యలు, నిరాహార దీక్షలు, చర్చలు... ప్రతి ఘట్టం ఉద్రిక్తతను మరింత పెంచుతోంది. ప్రభుత్వం మాత్రం పేపర్ లీక్‌లపై కఠిన చర్యలే పరిష్కారమని చెబుతోంది. ఉద్యమకారులు మాత్రం "రాజీనామా ఒక్కటే న్యాయం" అంటున్నారు. దీంతో రెండు వైపులా ఎవ్వరూ తగ్గని పరిస్థితి ఏర్పడింది. శనివారం కేంద్రం చెప్పే నిర్ణయం కీలక మలుపు కావొచ్చు. అది రాజీకి దారితీస్తుందా? లేక దేశ రాజకీయాలను మరోసారి కుదిపేసే కొత్త దశకు నాంది పలుకుతుందా?

## ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు

మరెప్పుడూ ప్రశ్నించలేం
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
అప్పుడే వెనక్కి తగ్గుతామన్న సీజేపీ చీఫ్
ఇవాళ మరోసారి కేంద్రంతో చర్చలు

- 6లో...



## కమలానికి బొద్దింకల గండం

కాక్రోచ్‌ల జోలికి వెళ్తే కష్టమే?
వేణుస్వామి సంచలన జోస్యం
సీజేపీపై ఆసక్తికర వ్యాఖ్యలు

- 3లో...

డిల్లీకి రాలేకపోయినా.. ఒక్క మాటతో

## విద్యార్థులకు మద్దతు

- 6లో...

'వన్ మోర్ వాయిస్'కు వెల్లువలా స్పందన

# విద్యార్థులు శత్రువులా?..

- 6లో...



దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను దేశ భవిష్యత్తుగా చూడాల్సింది పోయి, దేశ శత్రువుల్లా చూస్తోందని మోదీ ప్రభు త్వంపై మండిపడ్డారు. విద్యార్థులు బాధ్యత కోరు తున్నారని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు కోరు తున్నారని, కానీ ప్రభుత్వం వారికి సమాధానం చెప్పకుండా బలప్రయోగానికి దిగిందని ఆరోపించారు.

నేడు, రేపు వాళ్లే దేశ భవిష్యత్
మోదీ సర్కార్‌పై సోనియా ఘాటు విమర్శలు

# మందులపై మూడో కన్ను తెరిచిన రాజన్న

ఇన్నాళ్లు మౌనం పాటించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారిగా రాజకీయ బాంబు పేల్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ, తన రాజకీయ జీవితంలోనే అత్యంత ఘాటైన వ్యాఖ్యలు చేశారు. టికెట్ కోసం తన ఇంటి చుట్టూ వందసార్లు తిరిగిన వ్యక్తే ఇప్పుడు తనపై విమర్శలు చేయడం విశ్వాస ఘాతుకానికి పరాకాష్ట అని మండిపడ్డారు. మాట ఇచ్చి టికెట్ ఇప్పించానని, స్వయంగా ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిపించానని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు తనను లక్ష్యంగా చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "వినాశకాలే విపరీత బుద్ధి" అంటూ సామేల్‌పై నేరుగా హెచ్చరిక చేశారు. రాంగ్ పర్సన్‌ను నమ్మి టికెట్ ఇప్పించానని అంగీకరిస్తూ, తుంగతుర్తి కాంగ్రెస్ కార్యకర్తలకు, ఓటర్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పడం రాజకీయంగా సంచలనంగా మారింది. అదే సమయంలో కార్యకర్తలు ఆవేశానికి లోనుకావద్దని, ఎమ్మెల్యేను గౌరవించాలని పిలుపునివ్వడం ద్వారా తన రాజకీయ పరిణతి చాటుకున్నారు. కాంగ్రెస్ కోసం తాను చేసిన త్యాగాలను గుర్తు చేస్తూనే, పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.



విశ్వాస ఘాతుకానికి కేరాఫ్ అడ్రస్.. వినాశకాలంతో అంతా మైనస్
రాంగ్ పర్సన్‌ను గెలిపించినందుకు వర్రీ.. రికమెండ్ చేసినందుకు ఓటర్లకు సారీ
కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- 2లో...

# పుట్టిన రోజు కూడా అబద్ధాలేనా?

గ్లోబరీనా మరణాలకు బాధ్యులెవరు?
రూ.2 కోట్ల పరిహారం డిమాండ్
కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ విమర్శలు



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్లోబరీనా ఘటనపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపిస్తూ, ఆ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూనే కనీసం ఆ రోజైనా నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు.

# అంతే సంగతులు

జెన్‌జీతో పెట్టుకుంటే.. రాజకీయంగా మూల్యం తప్పదు
విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటాం
ఢిల్లీ ఆందోళనలకు కేటీఆర్ సంఘీభావం

- 6లో...



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్వీ నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆయన, విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులను తీవ్రంగా ఖండించారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలని కోరారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.


ఢిల్లీలో జరిగిన ఆందోళనలు నిజమైన విద్యార్థుల ఉద్యమం కాదని, మతతత్వ, కమ్యూనిస్టు శక్తులు చొరబడి దేశ వ్యతిరేక కుట్రలకు పాల్పడ్డాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. పార్లమెంట్‌పై దాడి చేసే ప్రయత్నం జరిగిందని, పోలీసులు, జర్నలిస్టులపై దాడులు చేయడం వెనుక పక్కా ప్రణాళిక ఉందని అన్నారు. డాక్టర్లు కావాలనుకునే విద్యార్థులు రాళ్లు విసరరని, లాఠీలు పట్టుకోరని, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించరని వ్యాఖ్యానించారు. 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలు కావడం పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా మారిందో చెబుతోందని పేర్కొన్నారు. లాఠీచార్జ్ అనివార్య పరిస్థితుల్లోనే జరిగిందని స్పష్టం చేశారు.

# ఆందోళన ముసుగులో అరాచకం!

విద్యార్థుల పేరుతో విధ్వంసం
ఢిల్లీ ఘటనపై

- 2లో...

బండి సంజయ్ ఆగ్రహం





# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు

- 2లో...

పేదలకు చేరువలో నివాసం

## నిరుపయోగ స్థలాలను గుర్తించండి

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాలకు దూరంగా కాకుండా ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఇళ్లు ఉంటేనే పేద కుటుంబాల జీవనం సులభమవుతుందని అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల్లో ఇళ్లు నిర్మిస్తే ప్రజలు అక్కడ నివసించలేక ఖాళీగా మారే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. అందుకే పని ప్రదేశాలకు సమీపంలోనే ఇందిరమ్మ గృహాలను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# కరెంటు లేక కాదు..

- 2లో...

# రేవంత్ రెడ్డికి మనసు లేక

సబ్‌స్టేషన్ తనిఖీ తర్వాత ఆరోపణలు
కరెంటు రావడం లేదన్న హరీశ్ రావు





- 6లో...

## నేను అలా అనలేదు.. అసలెందుకంటాను

సుప్రీంకోర్టులో కేసే లేదు.. కావాలనే దుష్ప్రచారం
ప్రచారంపై సీజేఐ ఆగ్రహం

# మందులపై మూడో కన్ను తెరిచిన రాజన్న..

విశ్వాస ఘాతుకానికి కేరాఫ్ అడ్రస్..

వినాశకాలంతో అంతా మైనస్

రాంగ్ పర్సన్‌ను గెలిపించినందుకు వర్రీ..

రికమెండ్ చేసినందుకు ఓటర్లకు సారీ

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




**ము**నుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ చర్చకు దారితీశాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తనపై చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన రాజగోపాల్ రెడ్డి, సామెల్‌కు కాంగ్రెస్ టికెట్ ఇప్పించింది తానేనని స్పష్టం చేశారు. తనతో సంబంధం లేదని ఇప్పుడు మాట్లాడుతున్న వ్యక్తి గతంలో వందసార్లకు పైగా తన ఇంటికి వచ్చి టికెట్ ఇప్పించాలని కోరాడని వెల్లడించారు. తాను మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకునే వ్యక్తినని, అదే మాట ప్రకారం సామెల్‌ను అసెంబ్లీకి పంపించానని చెప్పారు. ఇప్పుడు అదే వ్యక్తి తనను విమర్శించడం బాధ కలిగించిందని పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తొలి డిమాండ్

బీజేపీ నుంచి తిరిగి కాంగ్రెస్‌లో చేరిన సమయంలో తాను అధిష్ఠానాన్ని కేవలం రెండు టికెట్లు మాత్రమే కోరినట్లు రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. బాన్సువాడలో ఏనుగు రవీందర్ రెడ్డికి, తుంగతుర్తిలో మందుల సామెల్‌కు టికెట్లు ఇవ్వాలని పట్టుబట్టానన్నారు. అధిష్ఠానం అంగీకరించిన తర్వాత తన టికెట్‌తో పాటు వారిద్దరికీ టికెట్లు ఖరారు అయ్యాయని చెప్పారు. టికెట్ ఇప్పించడం మాత్రమే కాకుండా మునుగోడు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తూ తుంగతుర్తి, నకిరేకల్, భువనగిరి, ఆలేరు, సూర్యాపేట ప్రాంతాల్లో స్వయంగా ప్రచారం చేసి వారి విజయానికి కృషి చేశానని గుర్తు చేశారు.

### పార్టీ కోసం ఎంతో చేసా..

కాంగ్రెస్ పార్టీ తనను తిరిగి ఆహ్వానించిన తర్వాత వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కంటే పార్టీ బలోపేతానికే ప్రాధాన్యం ఇచ్చానని రాజగోపాల్ రెడ్డి చెప్పారు. ఒకే నియోజకవర్గం గురించి కాకుండా అనేక నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశానన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేశానని వివరించారు. 2009లో ఎంపీగా గెలిచిన తర్వాత తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని, పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఎంపీల్లో తాను కూడా ఒకడినని గుర్తు చేశారు.

### పార్టీ మార్పుపై వివరణ

తాను కాంగ్రెస్‌ను వ్యక్తిగత స్వార్థం కోసం వదల్లేదని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ సమయంలో జరిగిన అవమానాలు, గుర్తింపు లేకపోవడం వల్లే పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. అయితే ఇతర నాయకుల మాదిరిగా ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి వెళ్లలేదని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికను ఎదుర్కొని నైతిక విలువలను కాపాడుకున్నానని చెప్పారు. ఓడిపోయినా ప్రజాస్వామ్యాన్ని గౌరవించానని, తర్వాత కాంగ్రెస్ పిలుపు మేరకు తిరిగి పార్టీలో చేరానని తెలిపారు.

### కార్యకర్తలే అసలు బలం

మందుల సామెల్ విజయంలో కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర ఎంతో ఉందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో వేలాది మంది కార్యకర్తలు సొంత డబ్బులు ఖర్చు పెట్టి సామెల్ గెలుపు కోసం పనిచేశారని అన్నారు. అలాంటి కార్యకర్తల భావాలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని సూచించారు. పదవులు వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడ్డ వారిని అవమానించడం సరైన రాజకీయ సంస్కృతి కాదని వ్యాఖ్యానించారు.

### కొత్త నాయకులు జాగ్రత్తగా ఉండాలి

ఇటీవల ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేలు, ఎంపీలు అయిన నాయకులు అసలు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు పనిచేసిన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందన్నారు. ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో పాటు రాష్ట్ర నాయకత్వం కూడా చొరవ చూపాలని కోరారు.

### సామెల్‌పై ఘాటు వ్యాఖ్యలు

**త**నకు టికెట్ ఇప్పించిన వ్యక్తిపైనే ఇప్పుడు విమర్శలు చేయడం చూసి ఒకటే సామెత గుర్తొస్తోందని రాజగోపాల్ రెడ్డి అన్నారు. "వినాశకాలే విపరీత బుద్ధి" అంటూ సామెల్ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. తన గురించి ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా తప్పుగా మాట్లాడలేదని, అయినా ఇప్పుడు తనపై విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. సామెల్‌ను గెలిపించడంలో తన పాత్రను గుర్తు చేస్తూ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు బాధాకరమని వ్యాఖ్యానించారు.

### కార్యకర్తలకు క్షమాపణ

**తుం**గతుర్తి కాంగ్రెస్ కార్యకర్తలకు రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా క్షమాపణ చెప్పారు. సామెల్‌కు టికెట్ ఇప్పించడం తన నిర్ణయమేనని, ఇప్పుడు కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నట్లయితే అందుకు తాను బాధ్యత వహిస్తానన్నారు. అయితే ఎవరూ ఆవేశానికి లోనుకావద్దని, ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో విమర్శలు చేయొద్దని సూచించారు. ప్రజాప్రతినిధిని గౌరవిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

### కాంగ్రెస్ ఐక్యతే లక్ష్యం

తన వ్యాఖ్యల ఉద్దేశం వ్యక్తిగత విభేదాలు కాదని, కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగాలన్నదేనని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్గత విభేదాలతో పార్టీ బలహీనపడితే ప్రత్యర్థి పార్టీలకే లాభమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని, అంతర్గత విభేదాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.



## కరెంటు లేక కాదు.. రేవంత్ రెడ్డికి మనసు లేక

సబ్‌స్టేషన్ తనిఖీ తర్వాత ఆరోపణలు

కరెంటు రావడం లేదన్న హరీశ్ రావు

రాష్ట్రంలో రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం మండలం సోలేపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి లాగ్‌బుక్‌ను పరిశీలించారు. అందులో రైతులకు రోజుకు కేవలం 12 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేస్తున్నట్లు నమోదైందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కరెంట్ కోతలు లేవని ప్రకటిస్తే, రికార్డులు మాత్రం మరో వాస్తవాన్ని చెబుతున్నాయని విమర్శించారు. "కరెంటు లేక కాదు.. రేవంత్ రెడ్డికి మనసు లేక కరెంటు రావడం లేదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### 24 గంటల విద్యుత్ ఎక్కడ?

రైతులకు నిజంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందుతుంటే రాష్ట్రవ్యాప్తంగా సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు ఎందుకు జరుగుతున్నాయని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వం ఇస్తున్న 12 గంటల విద్యుత్ కూడా తరచూ ట్రిప్ అవుతోందని అన్నారు. సాగు పనులు జోరుగా సాగుతున్న ఈ సమయంలో విద్యుత్ కోతలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని చెప్పారు. కేసీఆర్ హయాంలో అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ అందించామని గుర్తు చేశారు. ఇప్పుడు మాటల్లో హామీలు ఇస్తూ, చేతల్లో కోతలు పెడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

### యాదాద్రి, భద్రాద్రిపై ప్రశ్నలు

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 1,600 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు నెలలుగా నిలిచిపోయాయని హరీశ్ రావు పేర్కొన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 270 మెగావాట్ల యూనిట్ కూడా విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసిందని చెప్పారు. మొత్తం 1,870 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఎందుకు ఆగిపోయిందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు అందుబాటులో ఉన్నా ఉత్పత్తి నిలిచిపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. వెంటనే ఈ యూనిట్లను ప్రారంభించి రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలని కోరారు.

### మిషన్ భగీరథపై ఆందోళన

రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ సేవలు క్షీణించాయని హరీశ్ రావు ఆరోపించారు. అనేక జిల్లాల్లో రెండు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ నిర్మించిన వ్యవస్థను నిర్వహించడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందేలా వెంటనే మిషన్ భగీరథపై సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పేరుకు క్రెడిట్ వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

### రైతు బీమా చెల్లింపులు ఏవి?

రైతు బీమా అమలులో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల మంది రైతుల కుటుంబాలకు రావాల్సిన రూ.5 లక్షల బీమా సాయం నెలలుగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఒక్క బొమ్మలరామారం మండలంలోనే పది రైతు బీమా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారని అన్నారు. వెంటనే రైతు బీమాపై సమీక్ష నిర్వహించి, అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుబంధు, రుణమాఫీ తర్వాత రైతు బీమాలో కూడా కోతలు విధించడం రైతాంగానికి అన్యాయమని హరీశ్ రావు ఆరోపించారు.





## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇండ్లు

## పేదలకు చేరువలో నివాసం

నిరుపయోగ స్థలాలను గుర్తించండి

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాలకు దూరంగా కాకుండా ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఇళ్లు ఉంటేనే పేద కుటుంబాల జీవనం సులభమవుతుందని అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల్లో ఇళ్లు నిర్మిస్తే ప్రజలు అక్కడ నివసించలేక ఖాళీగా మారే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. అందుకే పని ప్రదేశాలకు సమీపంలోనే ఇందిరమ్మ గృహాలను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### నిరుపయోగ ప్రభుత్వ భూముల గుర్తింపు

ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖల పరిధిలో ఉపయోగం లేకుండా ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు సమీక్షలో వివరించారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల ఆధీనంలో ఉన్న నిరుపయోగ స్థలాలను గృహ నిర్మాణానికి వినియోగించాలని సూచించారు. అవసరమైతే సంబంధిత శాఖలకు మరోచోట ప్రత్యామ్నాయ భూములు కేటాయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను సమర్థంగా వినియోగించి పేదలకు గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు.

### ఫ్లాట్ వివరాలు ఇలా

క్యూర్ ఏరియాలోని పేదల కోసం ప్రభుత్వం నిర్మించనున్న ప్రతి ఫ్లాట్ 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఉండనుంది. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షలు ఖర్చు కానుండగా ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. భూమి వ్యయాన్ని మాత్రం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. దీంతో నగర పరిధిలో సొంత ఇల్లు సాధ్యం కాని వేలాది పేద కుటుంబాలకు ఇది పెద్ద ఊరటనివ్వనుంది.

### 17 నియోజకవర్గాల్లో తొలి దశ

మొదటి విడతలో 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఈ ఇళ్లు నిర్మించనున్నారు. సంబంధిత ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వేగంగా గుర్తించి నిర్మాణ ప్రక్రియ ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ నిర్ణయంతో నగర పేదలకు ఉపాధికి దగ్గరగా, మౌలిక సదుపాయాలతో కూడిన శాశ్వత నివాసాలు అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది.

# పుట్టిన రోజు కూడా అబద్ధాలేనా?

గ్లోబరీనా మరణాలకు బాధ్యులెవరు?

రూ.2 కోట్ల పరిహారం డిమాండ్

కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ విమర్శలు



**బీ**ఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్లోబరీనా ఘటనపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపిస్తూ, ఆ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూనే కనీసం ఆ రోజైనా నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు.

### రూ.2 కోట్ల పరిహారం ఇవ్వాలి

గ్లోబరీనా ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి విద్యార్థి కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ రూ.2 కోట్ల చొప్పున పరిహారం చెల్లించాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. 2011లో జరిగిన ఘటనపై రూపొందించిన నివేదికను అప్పటి ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఆ నివేదికను దాచిపెట్టడం వెనుక ఎవరున్నారో ప్రజలకు చెప్పాలని కోరారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ స్వయంగా విచారణ కోరాలని సవాల్ విసిరారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై కేటీఆర్ ఆలస్యంగా స్పందించారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. విద్యార్థుల ఉద్యమంపై ఇప్పటివరకు కేసీఆర్ ఒక్క ప్రకటన కూడా చేయలేదని అన్నారు. గతంలో ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ప్రభుత్వం, ఇప్పుడు అదే ధర్నా చౌక్‌లో నిరసనలు చేయడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని ఆరోపించారు. ధర్నా చేసే ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్‌కు సూచించారు.

### బీజేపీ-బీఆర్‌ఎస్‌పై ఆరోపణలు

బీఆర్‌ఎస్ పాలనలో కూడా పేపర్ లీక్‌లు జరిగాయని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. అలాంటి ఘటనలపై మాట్లాడకుండా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని మాత్రమే విమర్శించడం సమంజసం కాదన్నారు. గ్లోబరీనా ఘటనపై నిజాలు బయటకు రావాలని, విద్యార్థుల ప్రాణాలకు బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్ వేర్వేరు పార్టీలు కాదని, రెండింటి రాజకీయ వైఖరిలో పెద్ద తేడా కనిపించడం లేదని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రజల సమస్యలపై రాజకీయాలు చేయడం మానేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్లోబరీనా ఘటన, పేపర్ లీకేజీలు వంటి అంశాలపై పూర్తి నిజాలు వెలుగులోకి రావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆందోళన ముసుగులో అరాచకం!

విద్యార్థుల పేరుతో విధ్వంసం

ఢిల్లీ ఘటనపై బండి సంజయ్ ఆగ్రహం



ఢిల్లీలో జరిగిన ఆందోళనలు నిజమైన విద్యార్థుల ఉద్యమం కాదని, మతతత్వ, కమ్యూనిస్టు శక్తులు చొరబడి దేశ వ్యతిరేక కుట్రలకు పాల్పడ్డాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. పార్లమెంట్‌పై దాడి చేసే ప్రయత్నం జరిగిందని, పోలీసులు, జర్నలిస్టులపై దాడులు చేయడం వెనుక పక్కా ప్రణాళిక ఉందని అన్నారు. డాక్టర్లు కావాలనుకునే విద్యార్థులు రాళ్లు విసరరని, లాఠీలు పట్టుకోరని, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించరని వ్యాఖ్యానించారు. 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలు కావడం పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా మారిందో చెబుతోందని పేర్కొన్నారు. లాఠీచార్జ్ అనివార్య పరిస్థితుల్లోనే జరిగిందని స్పష్టం చేశారు.

### నీట్‌పై చర్యలు తీసుకున్నాం

నీట్ పేపర్ లీక్ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశమని బండి సంజయ్ చెప్పారు. ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత తీవ్రంగా స్పందించారని వివరించారు. నిందితులకు వేగంగా శిక్ష పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేశామని, సీబీఐ ఇప్పటికే 17 మందిని అరెస్ట్ చేసిందని వెల్లడించారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే మళ్లీ పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించామని గుర్తు చేశారు. దేశంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నంలో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా ఖాతాలను కేంద్రం బ్లాక్ చేసిందని తెలిపారు.

### విపక్షాల రాజకీయాలు

పార్లమెంట్‌లో చర్చకు రాకుండా బయట ఆందోళనలతో రాజకీయ లబ్ధి పొందాలనేదే విపక్షాల లక్ష్యమని బండి సంజయ్ విమర్శించారు. నీట్ సమస్యను పరిష్కరించడం కంటే ప్రధాని మోదీపై ఒత్తిడి పెంచడమే వారి ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. ప్రధాని, హోం మంత్రి, విద్యాశాఖ మంత్రుల రాజీనామాలు కోరుతున్న విపక్షాలు గతంలో తమ పాలిత రాష్ట్రాల్లో జరిగిన పేపర్ లీక్ ఘటనలపై ఎందుకు అదే ప్రమాణాలు పాటించలేదని ప్రశ్నించారు. పంజాబ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళలో జరిగిన పరీక్షల అవకతవకల సమయంలో ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామా చేశారా అని నిలదీశారు.

### బీఆర్‌ఎస్‌పై ఘాటు విమర్శలు

తెలంగాణలో బీఆర్‌ఎస్ పాలనలో పేపర్ లీక్‌లు వరుసగా జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. ఎంసెట్, టీఎస్పీఎస్సీ గ్రూప్-1, ఎస్ఎస్‌సీ తెలుగు, హిందీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకైన ఘటనలను గుర్తు చేశారు. ఆ సమయంలో కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. గ్రూప్-1 పేపర్ లీక్‌పై తాను పోరాడితే తనపైనే కేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. ఇప్పుడు అదే నాయకులు పేపర్ లీక్ పేరుతో ధర్నాలు చేయడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కేటీఆర్‌పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, గత ఘటనలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనల్లో నిజమైన విద్యార్థుల భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవద్దని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.



# ఓటును కాపాడుకోండి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం పిలుపు

**కూ**కట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. కేవలం 15 నిమిషాలు సమయం కేటాయిస్తే తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదైందో లేదో నిర్ధారించుకోవచ్చని చెప్పారు. అలసత్వం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న బీఎల్ఏలు, బీఎల్ఓలను తప్పనిసరిగా సంప్రదించాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో ఆ అవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు వివరాలను ధృవీకరించుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, దానిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిరక్షించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.



# కాక్రోచ్ వెరైటీ అప్రోచ్

## మాపైనే దాడులు చేస్తారా?.. మేం చేసిన నేరం ఏంటి?

## వారినెవరినీ వదిలిపెట్టం.. పోలీసుల గుర్తింపునకు సైట్

## ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..పోలీసుల ఆధారాల సేకరణ

పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై బలప్రయోగం చేసిన పోలీసు సిబ్బందిని గుర్తించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభిస్తున్నట్లు కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రకటించింది. నిరసనకారులపై దౌర్జన్యానికి పాల్పడిన ప్రతి పోలీసు సిబ్బందిని గుర్తించి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తామని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ తెలిపారు. ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేయకపోతే కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా న్యాయవాదుల మద్దతు తమకు ఉందని వెల్లడించారు.

### విదేశీ నిధుల ఆరోపణలు

ఉద్యమానికి విదేశీ నిధులు అందుతున్నాయనే ఆరోపణలను సౌరవ్ దాస్ తీవ్రంగా ఖండించారు. అలాంటి ఆరోపణలు నిజమైతే ప్రభుత్వం సోనం వాంగ్‌చుక్‌తో చర్చలు ఎందుకు జరుపుతోందని ప్రశ్నించారు. తమతో కూడా కేంద్ర మంత్రులు చర్చలు జరుపుతున్న పరిస్థితిలో విదేశీ నిధుల కథనం వాస్తవాలకు దూరమని వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని రాజకీయంగా బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

### వామ్మో కాక్రోచ్‌లు

జూలై 20న పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం ప్రారంభమైన ఉద్యమం ఇప్పుడు దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారిందని చెప్పారు. రాజీనామా జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థులను అదుపులోకి తీసుకోవడం, న్యాయవాదులను కలవనివ్వకపోవడం కూడా ఆందోళన కలిగించే విషయమని పార్టీ నేతలు ఆరోపించారు.

### మరో దఫా చర్చలు

సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్‌లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో మరోసారి సమావేశం కానున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, అమాయక నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ ప్రధాన డిమాండ్లుగా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశం తటస్థ వేదికైన కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరగనున్నట్లు వెల్లడించారు.

### వాంగ్‌చుక్‌కు కృతజ్ఞతలు

26 రోజుల నిరాహార దీక్షను విరమించిన సోనం వాంగ్‌చుక్‌కు సీజేపీ నాయకత్వం కృతజ్ఞతలు తెలిపింది. హింసకు పాల్పడని విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకుంటామని, నీట్ పరీక్ష రద్దు తర్వాత ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అంశాన్ని పరిశీలిస్తామని కేంద్రం లిఖితపూర్వక హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జరిగే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందని సీజేపీ స్పష్టం చేసింది.

# అర్థం చేసుకోండి మోదీ

## యువతపై బలప్రయోగం వద్దు.. కేంద్రానికి బీజేపీ నేతల హితవు

### ఉద్యమాన్ని లైట్ తీసుకోవద్దని ఏకరువు



నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యా ర్థుల ఉద్యమాన్ని కేవలం శాంతిభద్రతల సమస్యగా చూడొద్దని బీజేపీ సీనియర్ నేతలు, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నాయకులు కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నారు. మాజీ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి మురళీ మనోహర్ జోషి విద్యార్థుల ఆందోళనలను సానుభూతితో వినాలని పిలుపునిచ్చారు. వారి భయాలు, ఆందోళనలు నిజమైనవేనని పేర్కొంటూ శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నించాల్సిన అవసరం ఉందన్నారు.

### బలప్రయోగంపై అసంతృప్తి

విద్యార్థులపై జరిగిన బలప్రయోగం బాధాకరమని మురళీ మనోహర్ జోషి వ్యాఖ్యానించారు. ముఖ్యంగా యువతులు కూడా దురుసుగా వ్యవహరించబడటం మరింత ఆందోళన కలిగించిందన్నారు. అభివృద్ధి చెందిన భారత లక్ష్యానికి యువతను దూరం చేసే విధంగా ఇలాంటి చర్యలు ఉండకూడదని హెచ్చరించారు. ఈ ఉద్యమాన్ని కేవలం పోలీసు చర్యలతో అణచివేయాలని చూడటం సరైన మార్గం కాదని స్పష్టం చేశారు.

### నీట్‌ను దాటి విస్తరించిన అసంతృప్తి

బీజేపీకి చెందిన కొందరు నేతల అభిప్రాయం ప్రకారం ఈ ఉద్యమం ఇప్పుడు కేవలం నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ అంశానికే పరిమితం కాలేదు. ఉద్యోగాలు, పరీక్షల పారదర్శకత, భవిష్యత్తుపై యువతలో పేరుకుపోయిన అసంతృప్తికి ఇది వేదికగా మారిందని వారు భావిస్తున్నారు. జంతర్‌మంతర్ వద్ద ప్రభుత్వం పట్ల వివిధ సమస్యలతో ఉన్న యువత ఒక్కచోట చేరుతున్నారని ఒక బీజేపీ ఎంపీ అభిప్రాయపడ్డారు. యువతతో పార్టీ సంబంధాలను దీర్ఘకాలికంగా పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

### రాహుల్ ఘటనపై ఎన్డీఏలోనూ చర్చ

ప్రధానమంత్రి నివాసం సమీపంలో నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా తరలించిన ఘటనపై కూడా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఆందోళన వ్యక్తమైంది. ఆ దృశ్యాలు దేశ విదేశాల్లో విస్తృతంగా ప్రచారంలోకి రావడం ప్రభుత్వానికి ప్రతికూలంగా మారిందని కొందరు నేతలు అభిప్రాయపడ్డారు. పరిస్థితిని మరింత సమర్థంగా నిర్వహించాల్సిందని వారు సూచించారు.

### సున్నితంగా స్పందించాల్సిన అవసరం

సోనం వాంగ్‌చుక్ ఆస్పత్రిలో చేరిన తర్వాత ఉద్యమానికి స్పష్టమైన నాయకత్వం కనిపించడం లేదని ఎన్డీఏలోని కొందరు నేతలు పేర్కొన్నారు. అయినప్పటికీ ఉద్యమం వెనుక ఉన్న యువత ఆవేదనను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని వారు అభిప్రాయపడ్డారు. వేగవంతమైన కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రధానమంత్రి ప్రకటించినా, ప్రజల్లో విశ్వాసం పెంచాలంటే పారదర్శక చర్యలు, సున్నితమైన స్పందన, వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించే నిర్ణయాలు అత్యవసరమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# కమలానికి బొద్దింకల గండం

## కాక్రోచ్‌ల జోలికి వెళ్తే కష్టమే?

## వేణుస్వామి సంచలన జోస్యం

## సీజేపీపై ఆసక్తికర వ్యాఖ్యలు



**జ్యోతిష్కుడు** వేణుస్వామి మరోసారి తన వ్యాఖ్యలతో రాజకీయ వర్గాల్లో చర్చకు తెరదీశాడు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ భవిష్యత్తుపై ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సీజేపీని బలవంతంగా అణచివేయాలని చేసే ప్రతి ప్రయత్నం తిరిగి ఆ పార్టీకే అనుకూలంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆ పార్టీకి బలమైన రాజయోగం నడుస్తోందని, అందుకే ప్రజల్లో వేగంగా ఆదరణ పెరుగుతోందని చెప్పారు.

### బీజేపీకే ఎక్కువ నష్టమా?

సీజేపీ ఉద్యమాన్ని తక్కువ అంచనా వేయడం బీజేపీకి రాజకీయంగా నష్టం కలిగించే అవకాశం ఉందని వేణుస్వామి వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తే అది ప్రజల్లో మరింత సానుభూతిని తెచ్చిపెడుతుందని అన్నారు. ఈ పరిణామాల ప్రభావం నేరుగా బీజేపీపై పడే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయాలకు కూడా ఈ అంశం సవాలుగా మారవచ్చని సూచించారు.

### ప్రధాన్‌పై కూడా అంచనా

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవిపై కూడా వేణుస్వామి వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఆయన రాజీనామా చేసే పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని కొట్టిపారేయలేమని జోస్యం చెప్పారు. సీజేపీ చేపట్టిన ఉద్యమం త్వరగా చల్లారదని, అక్టోబర్ 31 వరకు పార్టీకి విశేష ప్రజాదరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆ తర్వాత కూడా మరో రూపంలో ఈ పార్టీ వార్తల్లో నిలుస్తుందని చెప్పారు.

### ముందుంది ముసళ్ల పండుగ

సీజేపీలోని కొందరు కీలక నాయకులకు న్యాయపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కూడా వేణుస్వామి అన్నారు. అయినప్పటికీ పార్టీ ప్రభావం తగ్గదని, దేశ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటుందని అంచనా వేశారు. ఉద్యమం చుట్టూ జరుగుతున్న ప్రతి పరిణామం సీజేపీకి మరింత ప్రచారం తీసుకొస్తుందని అభిప్రాయపడ్డారు.

### చర్చకు దారితీసిన జోస్యం

వేణుస్వామి వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు కారణమయ్యాయి. సీజేపీపై చర్యలు తీసుకుంటే బీజేపీకే రాజకీయంగా ప్రతికూల ఫలితాలు ఎదురయ్యే అవకాశముందన్న ఆయన వ్యాఖ్యలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఇవి జ్యోతిష్య విశ్లేషణలే అయినప్పటికీ, ప్రస్తుతం దేశ రాజకీయాల్లో కొనసాగుతున్న పరిణామాల మధ్య ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి.

# మోదీజీ... గాయాలే సాక్ష్యం

## విద్యార్థులపై పెల్లెట్ గన్స్?

## కేంద్రంపై నిప్పులు చెరిగిన రాహుల్



పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన దాడులపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. జూలై 20న జరిగిన విద్యార్థుల నిరసనలో పెల్లెట్ గన్ కాల్పులకు గురయ్యాడని ఆరోపిస్తున్న సహిల్‌ను మీడియా ముందుకు తీసుకొచ్చి అతడి గాయాలను చూపించారు. త్రివర్ణ పతాకం చేతిలో పట్టుకుని శాంతియుతంగా నిరసన చేస్తున్న సమయంలో పెల్లెట్ గన్‌తో కాల్చారని రాహుల్ తెలిపారు. సహిల్ కుడి కంటికి తీవ్ర గాయమై చూపు దెబ్బతిందని చెప్పారు. దేశ భవిష్యత్తు అయిన యువతపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత బాధాకరమని వ్యాఖ్యానించారు.

### ప్రధాన్‌పై రాజీనామా డిమాండ్

ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా విద్యార్థులు వీధుల్లోకి రావాల్సి వచ్చిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యా వ్యవస్థ వైఫల్యానికి ప్రతీకగా మారారని విమర్శించారు. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్ ప్రయోగించిన వారిపై చర్యలు తీసుకోవాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులను శిక్షించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కూడా డిమాండ్ చేశారు.

### సహిల్‌కు శస్త్రచికిత్స

పెల్లెట్ గాయాలకు గురైన సహిల్‌కు ఇప్పటికే ఒక శస్త్రచికిత్స జరిగింది. మరో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. మొదట లేడీ హార్డింజ్ ఆస్పత్రికి తరలించిన అతడిని తర్వాత సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి, అనంతరం ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు మార్చారు. తనకు న్యాయం జరగాలని సహిల్ కోరాడు. పోలీసు ఉద్యోగ నియామక పరీక్ష రాసిన తనలాంటి యువకుడి జీవితాన్ని నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.

### ఖండించిన పోలీసులు.. కొనసాగుతున్న వివాదం

విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడినట్లు వస్తున్న ఆరోపణలను ఢిల్లీ పోలీసులు పూర్తిగా ఖండించారు. తమ సిబ్బంది అలాంటి ఆయుధాలను ఉపయోగించలేదని స్పష్టం చేశారు. ఘటన రోజున విధుల్లో ఉన్న సీఆర్‌పీఎఫ్ నుంచి మాత్రం స్పష్టమైన స్పందన రాలేదు. ఈ ఘటనతో నిరసనల నియంత్రణలో పెల్లెట్ గన్స్ వినియోగంపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. విద్యార్థులపై బలప్రయోగం జరిగిందా లేదా అనే అంశంపై రాజకీయ వివాదం మరింత వేడెక్కింది.

# వ్యవస్థలు నిర్వీర్యం



## నమ్మకం కోల్పోతున్న యువత

## పేపర్ లీక్‌ల కంటే పెద్ద సంక్షోభం

### యూత్ విశ్వాసమే అసలు పరీక్ష

### ప్రభుత్వాన్ని నిలదీస్తున్న యువత..!

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీతో మొదలైన విద్యార్థుల ఉద్యమం ఇప్పుడు కేవలం పరీక్షల అవకతవకల అంశంగా మాత్రమే లేదు. ప్రజల విశ్వాసం, ప్రభుత్వ బాధ్యత, వ్యవస్థల పారదర్శకత చుట్టూ తిరిగే పెద్ద చర్చగా మారింది. ప్రతిపక్షం విద్యార్థులపై పోలీసు దాడులను ప్రధాన అంశంగా ఎత్తిచూపుతుంటే, కేంద్ర ప్రభుత్వం పేపర్ లీక్‌లపై కఠిన చట్టం తీసుకొస్తామని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దీంతో రాజకీయ పోరు ఇప్పుడు ప్రజల అభిప్రాయాన్ని ప్రభావితం చేసే దశకు చేరుకుంది.

### విద్యపై నమ్మకమే దెబ్బతింది

పోటీ పరీక్షలు లక్షలాది యువతకు జీవితాన్ని మార్చే అవకాశంగా కనిపిస్తాయి. మధ్యతరగతి, పేద కుటుంబాలు సంవత్సరాల పాటు కష్టపడి పిల్లలను సిద్ధం చేస్తాయి. డబ్బు ఖర్చు చేస్తాయి. ఆశలు పెట్టుకుంటాయి. అలాంటి సమయంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం ఒక్క పరీక్షను మాత్రమే కాదు, కష్టపడి చదివితే విజయం సాధించొచ్చనే నమ్మకాన్నే కదిలిస్తుంది. ఇది పరిపాలనా వైఫల్యం కంటే చాలా పెద్ద సమస్యగా మారుతోంది. ఈ ఉద్యమంలో కనిపిస్తున్న వారు రాజకీయ నాయకులు కాదు. ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత. జాతీయ జెండా, హాల్‌టికెట్లు చేతుల్లో పట్టుకుని నిరసన తెలిపిన విద్యార్థుల చిత్రాలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. అలాంటి వారిపై బలప్రయోగం జరిగిందన్న ఆరోపణలు తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతున్నాయి. రాజకీయంగా ఎలాంటి అభిప్రాయం ఉన్నా, తమ పిల్లల భవిష్యత్తు విషయంలో ప్రతి కుటుంబం స్పందించే పరిస్థితి ఏర్పడింది.

### ప్రభుత్వానికి ఇదే కీలక పరీక్ష

గతంలో పౌరసత్వ సవరణ చట్టం, రైతుల ఉద్యమం, రెజ్లర్ల నిరసనలు వేర్వేరు అంశాలపై జరిగాయి. ప్రస్తుత ఉద్యమం మాత్రం కులం, మతం, భాష, ప్రాంతం అనే తేడాలు దాటింది. పోటీ పరీక్షలు ప్రతి కుటుంబాన్ని తాకే అంశం కావడంతో ప్రభావం మరింత విస్తరించింది. ఈ పరిస్థితిలో పేపర్ లీక్‌లపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం, పరీక్షల వ్యవస్థను బలోపేతం చేయడం, పారదర్శకత పెంచడం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది.

### విశ్వాసం పునరుద్ధరణే అసలు విజయం

ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలవడం ఒక్కటే సరిపోదు. ప్రజల మాట వినడం, తప్పులను అంగీకరించడం, వ్యవస్థపై నమ్మకాన్ని తిరిగి తీసుకురావడం కూడా అంతే ముఖ్యం. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రతి నిర్ణయం రాజకీయంగా కూడా భారీ ప్రభావం చూపుతుంది. ఈ ఉద్యమానికి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనే అంశమే రాబోయే రోజుల్లో యువత విశ్వాసాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారనుంది.

**-మీలో ఒకడు..**




# యువతే లక్ష్యం.. రీల్సే ఆయుధం..

## యూత్‌ని టార్గెట్ చేయండి

## ఇన్‌స్టాగ్రామ్ మీద ఫోకస్ పెట్టండి

## మంత్రులకు ప్రధాని ఆదేశాలు

దేశవ్యాప్తంగా జెన్‌జీ నిరసనలు ఉధృతంగా కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ కేబినెట్ మంత్రులకు కొత్త దిశానిర్దేశం చేశారు. యువత ఎక్కువగా ఉండే ఇన్‌స్టాగ్రామ్ వేదికను సమర్థంగా వినియోగించాలని సూచించారు. కేబినెట్ సమావేశంలో ఎంతమంది మంత్రులు ఇన్‌స్టాగ్రామ్‌ను చురుకుగా ఉపయోగిస్తున్నారని స్వయంగా ప్రశ్నించిన ప్రధాని, కోట్లాది మంది యువత ప్రతిరోజూ ఈ వేదికలో ఉంటున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే కాకుండా యువతతో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కూడా మంత్రులు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.

### రీల్స్, ఇంటరాక్టివ్ సెషన్లకు ప్రాధాన్యం

ప్రతి మంత్రి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ రూపొందించాలని, యువతతో ప్రశ్నోత్తరాలు, ఇంటరాక్టివ్ కార్యక్రమాలు నిర్వహించాలని మోదీ సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సులభమైన భాషలో సమాచారాన్ని అందించాలని చెప్పారు. యువతతో డిజిటల్ వేదికల ద్వారా అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం ఇప్పటి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

### పేపర్ లీక్‌లపై వరుస చర్యలు

కేబినెట్ సమావేశానికి కొద్ది గంటల ముందే పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న చర్యలను ప్రధాని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత బిల్లుకు తుది రూపు ఇచ్చి పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హామీ ఇచ్చారు.

### నిరసనలు కొనసాగుతున్న వేళ కీలక నిర్ణయం


ఢిల్లీ జంతర్‌మంతర్‌లో వేలాది మంది విద్యార్థులు, యువకులు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా యువతతో నేరుగా మాట్లాడాలని ప్రధాని మంత్రులకు సూచించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు సీజేపీ ప్రతినిధులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో సమావేశమై తమ డిమాండ్లు వినిపించారు. అయితే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశం ప్రస్తుతం పరిశీలనలో లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో యువతను నేరుగా చేరుకునే వ్యూహంపై కేంద్రం మరింత దృష్టి పెట్టినట్లు స్పష్టమవుతోంది.

# ఏపీ–కర్ణాటకకు రైల్వే బూస్ట్

## బళ్లారి–గుంతకల్ మార్గం విస్తరణ

## మూడో, నాలుగో లైన్‌కు ఆమోదం

## రూ.1,264 కోట్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ (సీసీఈఏ) కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. కర్ణాటక--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న బళ్లారి--గుంతకల్ రైల్వే మార్గంలో మూడో, నాలుగో లైన్ల నిర్మాణానికి రూ.1,264 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రైల్వే సామర్థ్యం పెరగడంతో పాటు ప్రయాణికుల రాకపోకలు, సరుకు రవాణా మరింత వేగవంతం కానున్నాయి. ఈ పనులు ప్రధాని గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్నారు.

### 99 గ్రామాలకు ప్రయోజనం

ఈ ప్రాజెక్టు రెండు రాష్ట్రాల్లోని మూడు జిల్లాలను కవర్ చేస్తుంది. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌కు మరో 46 కిలోమీటర్ల సామర్థ్యం జత కానుంది. దాదాపు 99 గ్రామాలకు మెరుగైన రైల్వే అనుసంధానం లభించనుంది. సుమారు ఏడు లక్షల మంది ప్రజలు ఈ ప్రాజెక్టు వల్ల నేరుగా ప్రయోజనం పొందనున్నారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రజలు, సరుకులు, సేవల రవాణా మరింత సులభంగా సాగేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపింది. బళ్లారి కోట, శ్రీ కుమారస్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలకు చేరుకోవడం సులభం కానుంది. ఇనుప ఖనిజం, డోలమైట్, సున్నపురాయి, ఉక్కు, బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాల రవాణాకు ఈ మార్గం కీలకంగా మారనుంది. రైల్వే లైన్ విస్తరణతో ఏటా 16.22 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి రానుంది.

### రైల్వే సేవలు మరింత వేగవంతం

ఈ ప్రాజెక్టు వల్ల రవాణా వ్యయం తగ్గడంతో పాటు ఇంధన వినియోగం కూడా తగ్గనుంది. సుమారు 1.32 కోట్ల లీటర్ల చమురు ఆదా అవుతుందని కేంద్రం అంచనా వేసింది. 6.67 కోట్ల కిలోల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాలు తగ్గే అవకాశం ఉందని తెలిపింది. ఇది దాదాపు 27 లక్షల చెట్లు నాటినంత పర్యావరణ ప్రయోజనం కలిగిస్తుందని పేర్కొంది. లైన్ సామర్థ్యం పెరగడంతో రైళ్ల రద్దీ తగ్గుతుంది. ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉంది. సరుకు రవాణా వేగం పెరగడంతో పరిశ్రమలకు కూడా ప్రయోజనం కలుగుతుంది. రైల్వే కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇది ఏపీ, కర్ణాటక మధ్య రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే ప్రాజెక్టుగా నిలవనుంది.

ప్రభాత కిరణమ్
సత్యానికి వారధి
4
ఆదివారం 06 జూలై 2026
www.prabhathakiranam.com

# యోగనిద్రలోకి శ్రీమహావిష్ణువు



**నేడు తొలి ఏకాదశి... అత్యంత పవిత్రమైన పర్వదినం**

భారతీయ సనాతన ధర్మంలో ప్రతి తిథికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. వాటిలో ఆషాఢ శుక్ల ఏకాదశి, అంటే తొలి ఏకాదశికి విశిష్ట స్థానం ఉంది. ఈ రోజునే శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశిస్తారని పురాణాలు చెబుతున్నాయి. ఈసారి తొలి ఏకాదశి జూలై 25 శనివారం వచ్చింది. సూర్యోదయం సమయంలో ఉండే తిథినే పరిగణనలోకి తీసుకోవడం వల్ల శనివారమే తొలి ఏకాదశిగా ఆచరిస్తున్నారు. ఈ రోజు నుంచే చాతుర్మాస్య వ్రతాలు ప్రారంభమవుతాయి.

**చాతుర్మాస్యానికి శ్రీకారం**

భవిష్య పురాణం ప్రకారం తొలి ఏకాదశి నుంచి నాలుగు నెలల పాటు చాతుర్మాస్య వ్రతాలు కొనసాగుతాయి. ఈ కాలంలో జపం, ధ్యానం, విష్ణు ఆరాధన, దానం, పురాణ పారాయణం చేస్తే అనేక రెట్లు పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. తొలి ఏకాదశి కేవలం ఉపవాసం చేసే రోజు మాత్రమే కాదు. అహంకారం, కోపం, లోభం, అసూయ వంటి అంతరంగ దోషాలను విడిచిపెట్టి మనసును పవిత్రం చేసుకోవాలని ఈ పర్వదినం బోధిస్తుంది.

**పురాణాల్లో ఏకాదశి మహిమ**

పద్మ పురాణం, స్కంద పురాణం, భవిష్య పురాణం తొలి ఏకాదశిని అత్యున్నత వ్రతాల్లో ఒకటిగా కొనియాడాయి. రాజా మాంధాత కాలంలో రాజ్యంలో తీవ్ర కరువు ఏర్పడగా, మహర్షుల సూచన మేరకు రాజు ప్రజలతో కలిసి తొలి ఏకాదశి వ్రతం ఆచరించాడు. అనంతరం సమృద్ధిగా వర్షాలు కురిసి రాజ్యంలో సుభిక్షం నెలకొన్నట్లు పద్మ పురాణం వివరిస్తుంది. ఈ కథ ద్వారా ఏకాదశి వ్రతం వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ హితానికి కూడా సంకేతమని తెలియజేస్తుంది.

**అంబరీషుడు చూపిన ఆదర్శం**

అంబరీష మహారాజు ప్రతి ఏకాదశిని కఠిన నియమాలతో ఆచరించేవాడు. ద్వాదశి పారణ సమయంలో ధర్మాన్ని కాపాడేందుకు తులసి జలాన్ని మాత్రమే స్వీకరించాడు. దుర్వాస మహర్షి ఆగ్రహించినా, శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రంతో అంబరీషుడిని రక్షించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ సంఘటన భక్తి, నియమపాలన, వినయం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. రుక్మాంగదుడు కూడా తన రాజ్యంలో అందరితో ఏకాదశి వ్రతం ఆచరింపజేసి విష్ణులోక ప్రాప్తి పొందినట్లు శాస్త్రాలు వివరిస్తాయి.

# పిల్లలు భారం కాదు.. భవిష్యత్ ఆస్తి

**పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం**

**ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం**

**రంపచోడవరం పేటీఎంలో సీఎం చంద్రబాబు**

- 5లో...




పిల్లలే రాష్ట్రానికి నిజమైన ఆస్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పిల్లలు పుడితే కుటుంబానికి భారం కాదని, వారిని ఆదాయాన్ని సృష్టించే శక్తిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రంపచోడవరంలో నిర్వహించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన, విద్య, సంక్షేమం, గిరిజన అభివృద్ధిపై కీలక ప్రకటనలు చేశారు. పిల్లలు ఆనందంగా చదువుకునే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.



# ప్రభుత్వ బడులపై పెరిగిన నమ్మకం

**గిరిజన పాఠశాలలకు శాశ్వత భవనాలు**

**మెగా పేరెంట్-టీచర్ సమావేశంలో లోకేశ్**


రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పాఠశాలల్లో మెగా పీటీఎంలను నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయు లను ఒకే వేదికపైకి తీసుకొచ్చామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. 'తల్లికి వందనం' పథకం డబ్బులు ఇవ్వడానికే పరిమితం కాదని, తల్లిని, గురువును గౌరవించే సంస్కారాన్ని పెంపొందించడమే అసలు ఉద్దేశమని వెల్లడించారు. విద్యావ్యవస్థలో సమగ్ర మార్పుల కోసం ప్రభుత్వం ఇప్పటికే బలమైన చర్యలు ప్రారంభించిందని చెప్పారు.

- 5లో...

# బ్లూటూత్ చాట్ యాప్‌పై కేంద్రం కొరడా

**బిచాట్ తొలగించాలని కేంద్రం ఆదేశం**

**భద్రతా కారణాలతో గిట్‌హబ్‌కు సందేశం**



**బ్లూ**టూత్ ఆధారంగా పనిచేసే మెసేజింగ్ యాప్ బిచాట్‌ను గిట్‌హబ్ నుంచి తొలగించాలని కేంద్ర హోంశాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ఆదేశించింది. ఈ విషయాన్ని బిచాట్ డెవలపర్, మాజీ ట్విట్టర్ సీఈవో జాక్ డోర్సీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. జూలై 23 తేదీతో ఉన్న అధికారిక నోటీసు ప్రతిని కూడా ఆయన పంచుకున్నారు. ఈ వ్యవహారంపై ఐ4సీ నుంచి వెంటనే అధికారిక స్పందన రాలేదు.

**ఇంటర్నెట్ లేకున్నా పనిచేసే యాప్**

బిచాట్ ప్రత్యేకత ఏమిటంటే మొబైల్ నెట్‌వర్క్, ఇంటర్నెట్, సెంట్రల్ సర్వర్ అవసరం లేకుండానే సమీపంలోని పరికరాల మధ్య బ్లూటూత్ మెష్ నెట్‌వర్క్ ద్వారా సందేశాలు పంపుకోవచ్చు. వినియోగదారుల నమోదు, ఫోన్ నంబర్ ధృవీకరణ అవసరం లేకుండా ఒకరి నుంచి ఒకరికి కమ్యూనికేషన్ చేయవచ్చు. ఈ విధానం చట్ట అమలు సంస్థలకు సందేశాల మూలాన్ని గుర్తించడం, దర్యాప్తు చేయడం కష్టతరం చేస్తుందని కేంద్రం పేర్కొంది.

**జంతర్‌మంతర్ ఘటన తర్వాత చర్య**

జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనల సమయ ంలో ప్రభుత్వం తాత్కాలికంగా ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధించింది. ఆ సమయంలో పలువురు నిరసనకారులు బ్లూటూత్ ఆధారిత మెసేజింగ్ యాప్‌లను ఉపయోగించినట్లు గుర్తించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నెట్‌వర్క్ నిలిచిపోయినా కమ్యూనికే షన్ కొనసాగించే సామ ర్థ్యం ఉండటం వల్ల చట్టబ ద్ధ ఆంక్షలను తప్పించు కునే అవకాశం ఉందని ఐ4సీ అభిప్రాయపడింది. ఈ తరహా వికేంద్రీకృత కమ్యూనికేషన్ వ్యవస్థలను దేశ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాద సంస్థలు, నేర ముఠాలు, సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని కేంద్రం హెచ్చరించింది. అల్ల ర్లు, హింసాత్మక నిరసనలు, తప్పుడు ప్రచారం, నే ర కార్యకలాపాల సమన్వయ ం కోసం కూడా ఈ యాప్ ఉపయోగించే అవకా శం ఉందని పేర్కొ ంది. సెంట్రల్ సర్వర్ లేకపో వడం వల్ల వినియో గదారుల వివరాలు, కమ్యూనికే షన్ రికార్డులు సేకరించడం కూడా సాధ్యం కాదని వెల్లడించింది.

# డీఎస్సీ దగాపై పోరాటం

**28న రాష్ట్రవ్యాప్త ఉద్యమం.. వైఎస్సార్‌సీపీ అల్టిమేటం**

**జూపూడి ప్రభాకర్ వార్నింగ్**

- 5లో...



డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు పోరాటం ఆపబోమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరుతో భారీ ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అర్హులైన అభ్యర్థులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి శ్రమించిన నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని మండిపడ్డారు.



# ఏపీ-కర్ణాటకకు రైల్వే బూస్ట్

- 3లో...

**బళ్లారి-గుంతకల్ మార్గం విస్తరణ**

**మూడో, నాలుగో లైన్‌కు ఆమోదం**

**రూ.1,264 కోట్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్**

# మన్యం రక్షణకు కుంకీ ఏనుగులు

**స్వాగతం పలికిన పవన్ కళ్యాణ్**




- 5లో...

# వివేకా హత్య కేసు

**మరో దర్యాప్తు అవసరం లేదు**

**సీబీఐ వాదనతో ఏకీభవించిన కోర్టు**

**సునీత పిటిషన్ కొట్టేసిన న్యాయస్థానం**




మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత దర్యాప్తు అవసరం లేదని హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. మాజీ మంత్రి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతారెడ్డి దాఖలు చేసిన అదనపు దర్యాప్తు పిటిషన్‌ను శుక్రవారం కోర్టు కొట్టివేసింది. ఇప్పటికే సమగ్ర దర్యాప్తు పూర్తయిందని సీబీఐ సమర్పించిన నివేదికను కోర్టు అంగీకరించింది. కేసులో మరోసారి విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని తీర్పు ఇచ్చింది.

- 5లో...



- 5లో...

# ఇంద్రకీలాద్రికి భక్తుల వెల్లువ

**ఆషాఢ సారెతో సందడి**

# తగ్గిపోతున్న ధరలు..

**లబోదిబోమంటున్న రైతులు**

- 5లో...

**సీమ మార్కెట్లకు టమాటాల వెల్లువ**

**నాణ్యత పేరుతో దోచుకుంటున్న దళారులు**





# స్థానిక సంగ్రామం వేళ జనసేన క్లియర్ పిక్చర్

**పదవుల కోసం కాదు.. రాష్ట్రం కోసమే జనసేన**

**నాదెండ్ల మనోహర్ క్లారిటీ**

**జ**నసేన పార్టీ పదవుల కోసం ఏర్పడలేదని, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పవన్ కల్యాణ్ పార్టీని స్థాపించారని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. విజయవాడలో తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ధర్మాన్ని పాటిస్తూ అందరూ కలిసి పనిచేశారని గుర్తుచేశారు. స్వార్థ రాజకీయాలకు జనసేన ఎప్పుడూ దూరంగానే ఉందని, అలాంటి రాజకీయాలకు పార్టీలో స్థానం లేదని తేల్చిచెప్పారు. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులు ఇవ్వకుండా కేంద్రం అన్యాయం చేసిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. యువత, మహిళల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో పవన్ కల్యాణ్ జనసేనను ప్రారంభించారని చెప్పారు. విజయవాడ ఉద్యమాలకు కేంద్రబిందువని, రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. మూడు రాజధానుల ప్రతిపాదన వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జనసేన ఉద్యమించిందని గుర్తు చేశారు.

**పార్టీలో గ్రూపులు లేవు**

జనసేనలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవని మంత్రి స్పష్టం చేశారు. పార్టీలో ఉన్నదంతా పవన్ కల్యాణ్ గ్రూపే అని అన్నారు. నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను తప్పనిసరిగా వినాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో తరచూ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఎవరూ నోరు జారకూడదని, అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని నేతలకు సూచించారు. అభిప్రాయ భేదాలు వచ్చినా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

**స్థానిక ఎన్నికలు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహిస్తామని మంత్రి వెల్లడించారు. కేవలం బీఫాం తీసుకుని పోటీ చేస్తే విజయం సాధ్యం కాదని, కూటమి భాగస్వామ్య పక్షాలతో సమన్వయం కీలకమని చెప్పారు. ఏ స్థానాల్లో జనసేన పోటీ చేయాలన్న అంశంపై తుది నిర్ణయం పవన్ కల్యాణ్ తీసుకుంటారని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా జనసేన కమిటీలను ప్రకటిస్తామని వెల్లడించారు.


# వ్యవస్థలు నిర్వీర్యం

**నమ్మకం కోల్పోతున్న యువత**

**పేపర్ లీక్‌ల కంటే పెద్ద సంక్షోభం**

**యూత్ విశ్వాసమే అసలు పరీక్ష**

**ప్రభుత్వాన్ని నిలదీస్తున్న యువత..!**



"మేము చేసిన తప్పేంటి..? రాత్రింబవళ్లు చదివడం నేరమా..? మా కలలను ప్రశ్నాపత్రాల లీక్‌లకు బలి ఎందుకు ఇస్తున్నారు..?" ఇవే ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత గొంతుకలుగా మారుతున్న ప్రశ్నలు. ఒక పరీక్ష కాదు... ఒక ఉద్యోగం కాదు... తమ భవిష్యత్తు, కుటుంబాల ఆశలు, జీవితాలే పణంగా పెట్టిన యువత ఇప్పుడు సమాధానం కోరుతోంది. పేపర్ లీక్‌లు జరుగుతుంటే ప్రభుత్వం ఎక్కడ ఉంది..? బాధ్యులు ఎవరు..? విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన వారిపై ఇప్పటివరకు ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదు..? అని మండిపడుతోంది. సమాధానాలు ఇవ్వాల్సిన పాలకులు చర్యల కంటే హామీలకే పరిమితమవుతున్నారన్న ఆగ్రహం వ్యక్తమవుతోంది. పరీక్షా వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన యువత ఇప్పుడు వీధుల్లో నిలబడి న్యాయం అడుగుతోంది. ఇది కేవలం విద్యార్థుల ఉద్యమం కాదు... ప్రభుత్వ బాధ్యతను ప్రశ్నిస్తున్న తరం తిరుగుబాటు. ఈ ఆగ్రహానికి సమాధానం ఇవ్వలేకపోతే, కోల్పోయేది కేవలం ఓట్లు కాదు... దేశ యువత విశ్వాసమనే అమూల్యమైన సంపద.

- 3లో...



# కాక్రోచ్ వెరైటీ అప్రోచ్

**మాపైనే దాడులు చేస్తారా?.. మేం చేసిన నేరం ఏంటి?**

**వారినెవరినీ వదిలిపెట్టం.. పోలీసుల గుర్తింపునకు సైట్**

**ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..పోలీసుల ఆధారాల సేకరణ**

పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై బలప్రయోగం చేసిన పోలీసు సిబ్బందిని గుర్తించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభిస్తున్నట్లు కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రకటించింది. నిరసనకారులపై దౌర్జన్యానికి పాల్పడిన ప్రతి పోలీసు సిబ్బందిని గుర్తించి వారిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయిస్తామని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ తెలిపారు. ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేయకపోతే కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా న్యాయవాదుల మద్దతు తమకు ఉందని వెల్లడించారు.



# అర్థం చేసుకోండి మోదీ

- 3లో...

**యువతపై బలప్రయోగం వద్దు..**

**కేంద్రానికి బీజేపీ నేతల హితవు**

**ఉద్యమాన్ని లైట్ తీసుకోవద్దని ఏకరువు**

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యా ర్థుల ఉద్యమాన్ని కేవలం శాంతిభద్రతల సమస్యగా చూడొద్దని బీజేపీ సీనియర్ నేతలు, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నాయకులు కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నారు. మాజీ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి మురళీ మనోహర్ జోషి విద్యార్థుల ఆందోళన లను సానుభూతితో వినాలని పిలుపునిచ్చారు. వారి భయాలు, ఆందోళనలు నిజమైనవేనని పేర్కొంటూ శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నించాల్సిన అవసరం ఉందన్నారు.

# పేపర్ లీక్‌లపై కఠిన నిర్ణయం

- 6లో...

**10 ఏళ్ల జైలు, ? 10 కోట్ల జరిమానా**

**పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు**

**ఎన్‌టీఏలో సమూల మార్పులు**



## కాటన్‌కు ఘన నివాళి

రామవరం గ్రామంలో సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. గోదావరి, కృష్ణా డెల్టాలను సస్యశ్యామలం చేసి రైతాంగ అభ్యున్నతికి పునాది వేసిన మహనీయుడు కాటన్ అని ఎమ్మెల్యే కొనియాడారు. విదేశీయుడైనా భారత రైతుల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. రామవరంలోని కాటన్ విగ్రహం శిథిలావస్థకు చేరిందని, త్వరలోనే కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నీటి వినియోగదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మెగా పీటీఎంలో మనోజ్ సందేశం

అనపర్తి గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్, రామవరం హైస్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (PTM) కార్యక్రమాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య అందించాలంటే పాఠశాల, కుటుంబం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అనపర్తిలో టీడీపీకి కొత్త జోష్..!

**మనోజ్ రాకతో చేరికల జోరు**

అనపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఇటీవల పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన నల్లమిల్లి మనోజ్ రెడ్డి నాయకత్వంలో కార్యకలాపాలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో బలమైన పట్టు కలిగిన నల్లమిల్లి కుటుంబానికి రోజురోజుకీ ప్రజల మద్దతు పెరుగుతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన మనోజ్ రెడ్డి గ్రామాల వారీగా నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఈ క్రమంలో కుతుకులూరు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. అనపాలమ్మ గుడి కమిటీ చైర్మన్, రెడ్డి సంఘం అధ్యక్షుడు పి.వి.వి.ఎస్.ఎన్. రెడ్డి, కొవ్వూరి సుబ్బారెడ్డి, కొవ్వూరి రవిచంద్రరెడ్డి, శిరివిశెట్టి శ్రీరామకృష్ణ, కర్రి దిలీప్ రెడ్డితో పాటు మరికొందరు నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలికిన మనోజ్ రెడ్డి, పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## చిట్టచివరి బిడ్డ చదువే లక్ష్యం

**మెగా పీటీఎంలో ఎమ్మెల్యే సందేశం**

అనపర్తి నియోజకవర్గంలో మెగా పీటీఎం-4.0 కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రంగంపేట, పొలమూరు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను సందర్శించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సమాజంలో చిట్టచివరి బిడ్డకు కూడా నాణ్యమైన విద్య అందించడమే మంత్రి లోకేశ్ లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి నియోజ కవర్గంలోని నాలుగు మండలాల్లో 31,319 మంది విద్యార్థులకు రూ.40.71 కోట్లు 'తల్లికి వందనం' పథకం కింద జమ చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేసి 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకున్నా అందరికీ పథకం వర్తింపజేయడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక వసతులు, పారదర్శక సంక్షేమ పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్యం రక్షణకు కుంకీ ఏనుగులు

**స్వాగతం పలికిన పవన్ కళ్యాణ్**

పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల దాడులను నియంత్రించేం దుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. చిత్తూరు జిల్లా పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపుకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. మన్యం జిల్లాకు వెళ్తున్న మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు చేరుకున్న కుంకీ ఏనుగులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వాగతం పలికి ఆహారం అందించారు. అనంతరం వాటిని గుచ్చిమి క్యాంపుకు పంపించారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు ఈ తరలింపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 12న ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంపును పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అటవీశాఖ అధికారి చలపతిరావు తెలిపారు. పలమనేరు ప్రాంతంలో అడవి ఏనుగుల గుంపులను నియంత్రించడంలో ఇవి ఇప్పటికే సమర్థత చాటాయని చెప్పారు. కర్ణాటక ప్రభుత్వ సహకారంతో ఈ కుంకీ ఏనుగులను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. మన్యం ప్రాంతంలో ప్రజల ప్రాణాలు, పంటలకు రక్షణ కల్పించడంలో జయంత్, అభిమ న్యు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పిల్లలు భారం కాదు.. భవిష్యత్ ఆస్తి

**పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం**

**ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం**

**రంపచోడవరం పేటీఎంలో సీఎం చంద్రబాబు**




పిల్లలే రాష్ట్రానికి నిజమైన ఆస్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పిల్లలు పుడితే కుటుంబానికి భారం కాదని, వారిని ఆదాయాన్ని సృష్టించే శక్తిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రంపచోడవరంలో నిర్వహించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన, విద్య, సంక్షేమం, గిరిజన అభివృద్ధిపై కీలక ప్రకటనలు చేశారు. పిల్లలు ఆనందంగా చదువుకునే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

### ఉపాధ్యాయులదే కీలక బాధ్యత

విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత లేదని స్పష్టం చేశారు. పిల్లలను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లపై ఉందన్నారు. పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య మరింత అనుసంధానం పెంచుతున్నామని చెప్పారు. శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేస్తూ పిల్లల్లో ఒత్తిడి తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### అందరికీ 'తల్లికి వందనం'

ఎంతమంది పిల్లలు ఉన్నా 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10,120 కోట్లు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లోనే 5 లక్షల మంది విద్యార్థులకు రూ.664 కోట్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం ఆర్థికసాయం మాత్రమే కాదని, తల్లిని గౌరవించే భావనను బలోపేతం చేసే కార్యక్రమమని పేర్కొన్నారు.

### విద్యతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం

పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఆగస్టు నుంచి సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి ఉచితంగా సోలార్ సదుపాయం కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, అప్పులు పెంచడం కాదు ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.




### గిరిజనులకు ప్రత్యేక అవకాశాలు

గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఐఐటీల్లో గిరిజనులకు ప్రాధాన్యం కల్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యపై పెట్టుబడి పెడితేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందని అభిప్రాయపడ్డారు.



## ఇంద్రకీలాద్రికి భక్తుల వెల్లువ

**ఆషాఢ సారెతో సందడి**

ఆషాఢ మాసం శుక్రవారం, సారె ఉత్సవాలు ఒకేసారి రావడంతో విజయవాడ ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్యంగా మహిళలు పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, సారెలతో అమ్మవారికి సమర్పణలు చేసేందుకు భారీ సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం కల్పిస్తూ అంతరాలయ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. క్యూలైన్లు వేగంగా కదిలేలా చర్యలు తీసుకోవడంతో భక్తులు తక్కువ సమయంలోనే దర్శనం పూర్తి చేసుకున్నారు. ఆషాఢ సారె ఉత్సవాల పదో రోజైన శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు 42 సారె బృందాల ద్వారా 16,890 మంది మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. ఈ నెల 15 నుంచి ఇప్పటివరకు 1,94,030 మంది మహిళలు సారె సమర్పించినట్లు ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. మరో 20 రోజుల్లో దాదాపు మూడు లక్షల మంది మహిళలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తొలిసారిగా అమలు చేసిన సారె బృందాల నమోదు విధానం, ప్రత్యేక క్యూలైన్లు, ఉచిత దర్శనం, ప్రసాదం, అన్నప్రసాదం కారణంగా భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఆషాఢ ఉత్సవాలు ముగిసే వరకు ఇదే స్థాయిలో రద్దీ కొనసాగే అవకాశం ఉందని తెలిపారు.





# ప్రభుత్వ బడులపై పెరిగిన నమ్మకం

**గిరిజన పాఠశాలలకు శాశ్వత భవనాలు**

**మెగా పేరెంట్-టీచర్ సమావేశంలో లోకేశ్**

రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పాఠశాలల్లో మెగా పీటీఎంలను నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయు లను ఒకే వేదికపైకి తీసుకొచ్చామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. 'తల్లికి వందనం' పథకం డబ్బులు ఇవ్వడానికే పరిమితం కాదని, తల్లిని, గురువును గౌరవించే సంస్కారాన్ని పెంపొందించడమే అసలు ఉద్దేశమని వెల్లడించారు. విద్యావ్యవస్థలో సమగ్ర మార్పుల కోసం ప్రభుత్వం ఇప్పటికే బలమైన చర్యలు ప్రారంభించిందని చెప్పారు.

### 200 పాఠశాలలకు కొత్త భవనాలు


గిరిజన ప్రాంతాల్లో తాటాకుల షెడ్లు, తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న 200 ప్రభుత్వ పాఠశాలలకు ఏడాదిలోపు శాశ్వత భవనాలు నిర్మిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. పోలవరం జిల్లాలోని రంపచోడవరంలో నిర్వహించిన నాలుగో మెగా పేరెంట్-టీచర్ సమావేశంలో ఆయన ఈ హామీ ఇచ్చారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ బడుల వైపు విద్యార్థులు

గత రెండేళ్లలో 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను విడిచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని చెప్పారు. విద్యా రంగంలో చేపట్టిన సంస్కరణలు, మౌలిక వసతుల మెరుగుదల, బోధన నాణ్యత పెరగడం వల్లే ఈ మార్పు వచ్చిందని వివరించారు. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఎల్ఈఏపీ) కార్యక్రమానికి మంచి ఫలితాలు వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రులో మాత్రమే ఉన్న లీప్ పాఠశాల తరహాలో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక లీప్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విద్యార్థుల నైపుణ్యాలను పెంచే దిశగా ఈ కార్యక్రమం కీలకంగా మారుతుందని చెప్పారు.

### మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని లోకేశ్ సూచించారు. డ్రగ్స్ జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చ రించారు. పాఠశాలల్లో రాజకీయ ప్రభావం లేకుండా ఉండేందుకు ఇకపై పాఠ్యపుస్తకాల్లో ఏ రాజకీయ నాయకుడి ఫొటోలు ముద్రిం చబోమని తెలిపారు. వాటి స్థానంలో విలువలు పెంపొందించే పాఠాలను చేర్చామని చెప్పారు. గత విద్యాసంవ త్సరంలో ఎస్-ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వచ్చిన మంచి ఫలితాలను కొన సాగించాలని ఉపాధ్యాయులకు మంత్రి పిలుపు నిచ్చారు. విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని సూచించా రు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకొస్తోం దని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.






## ఆడబిడ్డలకు అండ

## మానవత్వం పరిమళించిన వేళ..!

తల్లిదండ్రుల అండ కోల్పోయిన ముగ్గురు ఆడబిడ్డల జీవితాల్లో ఆశాకిర ణంగా నిలిచింది మానవత్వం. అయినవిల్లి మండలం కె. జగన్నాథపురం గ్రామానికి చెందిన పిచ్చిక సత్యనారాయణ ఇటీవల పక్షవాతంతో మృతి చెందగా, ఇప్పటికే మానసిక దివ్యాంగురాలైన తల్లి సత్యవతిని చూసుకోవాల్సిన బాధ్యత మైనర్ కుమార్తెల భుజాలపై పడింది. పెద్ద కుమార్తె ప్రసన్నలక్ష్మి ఐస్ పార్లర్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, కవలలు జ్యోతిక, జ్యోత్స్న పదో తరగతి చదువుతున్నారు. ఈ కుటుంబం ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితి తెలుసుకున్న ఏలూరుకు చెందిన దేవాంగ కళ్యాణ మండపం గ్రూప్ అడ్మిన్ కొండపల్లి పరమేశ్వరరావు సహాయం కోసం పిలుపునివ్వగా, ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న దాతలు స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దాతల విరాళాలతో మొత్తం రూ.3,06,729 సమకూరగా, ఆ మొత్తాన్ని శుక్రవారం కె. జగన్నాథపురంలో ఆడబిడ్డలకు కొండపల్లి పరమేశ్వరరావు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాంగ సంఘ నాయకులు, చేనేత సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొని చిన్నారులకు ధైర్యం చెప్పారు. పుల్లేటికుర్రుకు చెందిన లక్కింశెట్టి భాస్కరరావు కూడా అక్కడికక్కడే మరో రూ.5 వేల ఆర్థిక సాయం ప్రకటించి ఉదారత చాటుకున్నారు.

## వివేకా కేసు మరో దర్యాప్తు అవసరం లేదు

**సీబీఐ వాదనతో ఏకీభవించిన కోర్టు... సునీత పిటిషన్ కొట్టేసిన న్యాయస్థానం**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత దర్యాప్తు అవసరం లేదని హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. మాజీ మంత్రి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతారెడ్డి దాఖలు చేసిన అదనపు దర్యాప్తు పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఇప్పటికే సమగ్ర దర్యాప్తు పూర్తయిందని సీబీఐ సమర్పించిన నివేదికను కోర్టు అంగీకరించింది. కేసులో మరోసారి విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని తీర్పు ఇచ్చింది.

### ఎలక్ట్రానిక్ ఆధారాలు.. సీబీఐ నివేదిక

కిరణ్ యాదవ్, అర్జున్ రెడ్డి మధ్య హత్య జరిగిన తర్వాత జరిగిన ఫోన్ కాల్స్, సందేశాలు, ఇతర ఎలక్ట్రానిక్ ఆధారాలను సీబీఐ పూర్తిగా పరిశీలించలేదని సునీతారెడ్డి వాదించారు. ఈ అంశాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 2025 డిసెంబరులో కోర్టు ఈ అంశంపై అదనపు దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ సంబంధిత ఆధారాలను మళ్లీ పరిశీలించింది. సాంకేతిక విశ్లేషణ చేపట్టడంతో పాటు సంబంధిత వ్యక్తులను మరోసారి విచారించింది. 2026 మార్చిలో సమర్పించిన అదనపు నివేదికలో అనుమానాస్పదంగా భావించిన సందేశాలు అర్ధరాత్రి సమయంలో పంపించలేదని వెల్లడించింది. యూటీసీ సమయం, భారత కాలమానం మధ్య తేడాను తప్పుగా అర్థం చేసుకోవడం వల్లే ఈ అనుమానం వచ్చిందని వివరించింది. సరైన సమయ మార్పిడి చేసిన తర్వాత ఎలాంటి అనుమానాస్పద అంశాలు కనిపించలేదని పేర్కొంది. అదనపు దర్యాప్తులో పెద్ద కుట్రకు సంబంధించిన కొత్త ఆధారాలు ఏవీ లభించలేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. కేసులో సాధ్యమైన అన్ని కోణాల్లో ఇప్పటికే దర్యాప్తు పూర్తయిందని స్పష్టం చేసింది. ఈ వాదనలను పరిశీలించిన కోర్టు, సునీతారెడ్డి కోరిన మరో దర్యాప్తు అవసరం లేదని తేల్చింది.

## తగ్గిపోతున్న ధరలు.. లబోదిబోమంటున్న రైతులు

**సీమ మార్కెట్లకు టమాటాల వెల్లువ**

**నాణ్యత పేరుతో దోచుకుంటున్న దళారులు**

**ధరల్లో హెచ్చుతగ్గులు**



రాయలసీమ మార్కెట్లకు టమాటా భారీగా చేరుతోంది. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వివరాల ప్రకారం ఒక్కరోజే 12,215 మెట్రిక్ టన్నుల టమాటా మార్కెట్లకు వచ్చింది. ఇందులో 5,564 మెట్రిక్ టన్నుల ఫస్ట్ గ్రేడ్, 6,650 మెట్రిక్ టన్నుల సెకండ్ గ్రేడ్ టమాటా ఉంది. భారీ సరఫరాతో మార్కెట్లలో లభ్యత పెరిగింది. నాణ్యతను బట్టి ధరల్లో మార్పులు కనిపిస్తున్నాయి. మంచి నాణ్యత ఉన్న టమాటాకు కొన్ని మార్కెట్లలో ధరలు స్వల్పంగా పెరిగాయి. మరోవైపు అధిక ఉత్పత్తి కారణంగా భారీగా సరుకు రావడంతో కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. డిమాండ్, సరఫరా పరిస్థితులను బట్టి మార్కెట్ రేట్లు మారుతున్నాయని అధికారులు తెలిపారు. నాణ్యమైన సరుకుకు మాత్రమే వ్యాపారులు ఎక్కువ ధర చెల్లిస్తున్నారు.

### వాతావరణ ప్రభావం

అకాల వాతావరణ మార్పులు టమాటా నాణ్యతపై ప్రభావం చూపుతున్నాయి. సీజన్ చివరి దశకు చేరుకోవడంతో నల్ల మచ్చలు ఉన్న ఫెయిర్ క్వాలిటీ టమాటా కూడా మార్కెట్లకు వస్తోంది. దెబ్బతిన్న టమాటాలకు వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. నాణ్యత తగ్గిన సరుకుకు ఆశించిన ధర లభించడం లేదని రైతులు చెబుతున్నారు. ములకలచెరువు మార్కెట్‌లో టమాటా మార్కెటింగ్ సీజన్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది. అక్కడ ధరలు పూర్తిగా డిమాండ్, సరఫరాపైనే ఆధారపడి ఉన్నాయి. కలికిరి మార్కెట్‌లో బాహ్య ప్రాంతాల నుంచి డిమాండ్ పెరగడంతో గత వారంతో పోలిస్తే మెరుగైన ధరలు నమోదయ్యాయి.

### ఒక్కో చోట ఒక్కోలా సీన్

రాప్తాడు ప్రైవేట్ మార్కెట్‌కు రికార్డు స్థాయిలో 6,750 మెట్రిక్ టన్నుల టమాటా చేరింది. కర్ణాటక, చిత్తూరు, హిమాచల్ ప్రదేశ్ నుంచి కూడా పెద్ద ఎత్తున సరఫరా కొనసాగుతోంది. పట్టికొండ, పీపుల్లి మార్కెట్లలో మాత్రం ఈరోజు టమాటా రాకలు నమోదు కాలేదు. టమాటాను సరైన గ్రేడింగ్ చేసి మార్కెట్‌కు తీసుకొస్తే మంచి ధర పొందే అవకాశం ఉంటుందని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మార్కెట్ పరిస్థితులను శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని వెల్లడించారు. నాణ్యత పెంచితేనే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని సూచించారు.

## డీఎస్సీ దగాపై పోరాటం

**28న రాష్ట్రవ్యాప్త ఉద్యమం.. జూపూడి ప్రభాకర్ వార్నింగ్**

డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు పోరాటం ఆపబోమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరుతో భారీ ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అర్హులైన అభ్యర్థులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి శ్రమించిన నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై వివాదాలు చెలరేగిన తర్వాత కేంద్ర ప్రభుత్వం స్పందించిందని జూపూడి గుర్తుచేశారు. అదే తరహాలో డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. డీఎస్సీ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ప్రభుత్వం భావిస్తే వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని జూపూడి డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాల ప్రక్రియలో జారీ చేసిన జీవో 4, జీవో 47, జీవో 56పై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని జూపూడి కోరారు. ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువతతో కలిసి వైఎస్సార్‌సీపీ ఉద్యమం చేపడుతుందని జూపూడి ప్రకటించారు.




## ఢిల్లీకి రాలేకపోయినా.. ఒక్క మాటతో విద్యార్థులకు మద్దతు

### 'వన్ మోర్ వాయిస్'కు వెల్లువలా స్పందన

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమానికి దేశ విదేశాల నుంచి డిజిటల్ రూపంలో మద్దతు లభిస్తోంది. కొచ్చికి చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ ఫెయిర్‌కోడ్ రూపొందించిన "వన్ మోర్ వాయిస్" పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ప్రపంచంలోని ఎవరైనా ఒక్క పదంతో తమ సంఘీభావాన్ని తెలియజేసే అవకాశం కల్పించింది. ఢిల్లీకి వెళ్లలేని వారికీ ఉద్యమంలో భాగస్వాములు అయ్యే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోంది.

**రెండు దశల్లో స్పందన నమోదు**

ఈ వెబ్‌సైట్‌లో స్పందన నమోదు చేయడం చాలా సులభం. ముందుగా ఉద్యమంపై తమ భావాన్ని తెలిపే ఒక పదాన్ని నమోదు చేయాలి. తర్వాత పేరు, స్వస్థలం నమోదు చేసే అవకాశం ఉంటుంది. కోరుకుంటే ఆ వివరాలు ఇవ్వకుండా కూడా స్పందన పంపవచ్చు. ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి చెందినది కాదని ఫెయిర్‌కోడ్ సహ వ్యవస్థాపకుడు రాజిత్ రామచంద్రన్ స్పష్టం చేశారు. ఉద్యమానికి దూరంగా ఉన్న ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు.

**'జస్టిస్' పదానికే ఎక్కువ మద్దతు**

జూలై 23 రాత్రి ప్రారంభమైన ఈ డిజిటల్ కార్యక్రమానికి తక్కువ సమయంలోనే విశేష స్పందన లభించింది. జూలై 24 సాయంత్రం 4.30 గంటల నాటికి 1,369 స్పందనలు నమోదయ్యాయి. ప్రస్తుతం "జస్టిస్" అనే పదమే అత్యధికంగా నమోదవుతోంది. "అకౌంటబిలిటీ", "సాలిడారిటీ", "వాయిస్", "ఫ్రీడమ్" వంటి పదాలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. వినియోగదారుల సూచన మేరకు అత్యధికంగా నమోదైన పదాలను ప్రత్యేకంగా చూపించే కొత్త పేజీని కూడా రూపొందిస్తున్నారు.

**దేశ విదేశాల నుంచి మద్దతు**

త్రిస్సూర్‌కు చెందిన సానికా "టుగెదర్", కొట్టాయానికి చెందిన అనీష్ "హోప్", దుబాయ్‌కు చెందిన ఆనంద్ "జస్టిస్" అనే పదాలతో తమ మద్దతు తెలిపారు. ఇలా దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు కూడా ఉద్యమానికి సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఐటీ ఉద్యోగుల సహకారంతో రూపొందించిన ఈ వెబ్‌సైట్ భారీ సంఖ్యలో స్పందనలు వచ్చినా తట్టుకునేలా రూపొందించారు. నీట్ లీకేజీ వివాదం చుట్టూ దేశవ్యాప్తంగా పెరుగుతున్న చర్చకు ఈ డిజిటల్ వేదిక మరో కొత్త రూపాన్ని తీసుకొచ్చింది.

## నేను అలా అనలేదు..అసలెందుకంటాను

**సుప్రీంకోర్టులో కేసే లేదు.. కావాలనే దుష్ప్రచారం**

**ప్రచారంపై సీజేఐ ఆగ్రహం**

విద్యార్థులపై పోలీసుల బలప్రయోగం అంశంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని ఎలాంటి పిటిషన్ దాఖలు కాలేదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. జూలై 20న జరిగిన సీజేపీ పార్లమెంట్ మార్చ్ సందర్భంగా జరిగిన ఘటనలపై కోర్టు విచారణకు నిరాకరించిందన్న వార్తలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. కోర్టుకు ఒక న్యాయవాది నుంచి కేవలం వినతిపత్రం మాత్రమే వచ్చిందని, దానిని రిట్ పిటిషన్‌గా పరిగణించే అవకాశం లేదని వెల్లడించారు.

**లేఖ ఆధారంగా విచారణ కోరిన న్యాయవాది**

ఈ అంశంపై కొన్ని మీడియా సంస్థలు బాధ్యతారహితంగా వార్తలు ప్రచారం చేశాయని సీజేఐ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం వరకు కూడా సుప్రీంకోర్టులో ఒక్క పేజీ పిటిషన్ కూడా దాఖలు కాలేదని చెప్పారు. అలాంటి పరిస్థితిలో కోర్టు విచారణకు నిరాకరించిందని ప్రచారం చేయడం సరికాదన్నారు. నిజాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచురించడం సమంజసం కాదని స్పష్టం చేశారు. బుధవారం విచారణ సమయంలో న్యాయవాది నరేంద్ర మిశ్రా రాసిన లేఖను ప్రస్తావిస్తూ విద్యార్థులపై జరిగిన పోలీసు దాడుల వీడియోలు పరిశీలించాలని కోరారు. అయితే వీడియోలు చూసేందుకు కోర్టుకు సమయం లేదని సీజేఐ తెలిపారు. కేవలం లేఖ ఆధారంగా సుమోటో విచారణ ప్రారంభించలేమని స్పష్టం చేశారు. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఎలాంటి అధికారిక విచారణ మొదలుకాలేదు.

**ఢిల్లీ హైకోర్టులో విచారణ కొనసాగింపు**

ఇదే సమయంలో ఢిల్లీ హైకోర్టు మాత్రం విద్యార్థులపై పోలీసులు అధిక బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. నిరసనలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, వీడియోలు, ఇతర ఆధారాలను భద్రపరచాలని అధికారులను ఆదేశించింది. ఈ కేసులపై తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది. జూలై 20న సీజేపీ నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ సందర్భంగా వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునే క్రమంలో పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ఉపయోగించడంతో పలువురు గాయపడ్డారు. పెల్లెట్ గన్ గాయాల ఆరోపణలు కూడా దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# వాట్ నెక్స్ట్

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడు**

**స్పష్టం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు**

**రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదు**

**జంతర్ మంతర్ నుంచి కదిలేదు లేదు**

**తేల్చి చెబుతున్న కాక్రోచ్ పార్టీ నేతలు**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గే అవకాశమే లేదని ఉన్నత స్థాయి వర్గాలు స్పష్టం చేశాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రస్తుతం అసలు పరిశీలనలో లేదని తేల్చిచెప్పాయి. మంత్రి పట్ల ప్రభుత్వం పూర్తి నమ్మకంతో ఉందని, రాజీనామా తీసుకోవడం అత్యంత సులభమైన నిర్ణయం మాత్రమేనని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజలు ఇచ్చిన ప్రజాభిమానానికి తగ్గట్టే బాధ్యతగా వ్యవహరిస్తామని కూడా స్పష్టం చేశాయి.

**సీజేపీ డిమాండ్ మాత్రం యథాతథం**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన కొనసాగిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) విద్యార్థులు మాత్రం తమ డిమాండ్‌పై ఎలాంటి రాజీకి సిద్ధంగా లేరు. ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తప్పుకుంటేనే ఉద్యమం విరమిస్తామని మరోసారి ప్రకటించారు. కేంద్రంతో జరిగిన రెండో విడత చర్చల్లో కూడా ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. మరోవైపు విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ, ఆత్మహత్యలకు పాల్పడిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు పరిహారం అంశాలకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని సీజేపీ నేతలు వెల్లడించారు. అయితే మంత్రి రాజీనామా అంశంపై శనివారం మధ్యాహ్నం వరకు సమయం కోరిందని తెలిపారు.

**పేపర్ లీక్‌లపై చర్యలు వేగం**

జాతీయ పరీక్షల సంస్థలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని త్వరలోనే సరిదిద్దుతామని కేంద్రం తెలిపింది. ప్రశ్నాపత్రాల లీక్‌లకు పాల్పడిన అనేక ముఠాలను ఇప్పటికే ఛేదించామని, మరిన్ని కఠిన చర్యలు త్వరలోనే తీసుకుంటామని వెల్లడించింది. ఇదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ తన అధికారిక కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. విద్యాశాఖ సమావేశాల్లో పాల్గొనడం, విద్యా సంబంధిత అంశాలపై చర్చించడం, సామాజిక అంశాలపై స్పందించడం కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఆయనకు అండగా నిలిచిన సంకేతాలు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి.



**ఉద్యమం కొనసాగుతుందా..?**

సోనం వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించినా, సీజేపీ నేతలు మాత్రం ఉద్యమాన్ని కొనసాగించే సంకేతాలు ఇస్తున్నారు. పార్లమెంట్ ముట్టడి ప్రయత్నాల తర్వాత దేశ రాజకీయాల్లో ఈ అంశం మరింత వేడెక్కింది. ప్రతిపక్ష పార్టీలు కూడా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే పరిష్కారమని పట్టుబడుతున్నాయి. అయితే కేంద్రం మాత్రం చర్చలకు సిద్ధమే తప్ప మంత్రి రాజీనామా అంశంలో వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. దీంతో రానున్న రోజుల్లో ఈ వివాదం రాజకీయంగా మరింత ఉత్కంఠ రేపే అవకాశం కనిపిస్తోంది.

# ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు

**మరెప్పుడూ ప్రశ్నించలేం**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే**

**అప్పుడే వెనక్కి తగ్గుతామన్న సీజేపీ చీఫ్**

**ఇవాళ మరోసారి కేంద్రంతో చర్చలు**

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై ఆందోళనలు కొనసాగిస్తున్న కాక్‌రోచ్ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వంతో మరోసారి చర్చలకు సిద్ధమైంది. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో జరిగిన సమావేశంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసింది. మే 3న పరీక్ష రద్దు తర్వాత ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి పరిహారం ఇవ్వాలని కూడా డిమాండ్ చేసింది. ఈ అంశాలపై శనివారం మరోసారి చర్చలు జరగనున్నాయి.

**అప్పటి వరకు ఉద్యమం ఆపం**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ ఉద్యమం ఆగదని కాక్రోచ్ జనతా పార్టీ స్పష్టం చేసింది. అదే తమ ప్రధాన డిమాండ్ అని పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ పోరాట లక్ష్యమని చెప్పారు. గతంలో ఉద్యమాలు చేసిన చరిత్ర తమకు లేదని, ప్రస్తుత పరిస్థితులు యువత కోసం వీధుల్లోకి రావాల్సిన అవసరం తెచ్చాయని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతిందని, అందుకే దేశవ్యాప్తంగా యువత ఒక్కటవుతోందని అన్నారు.

**మౌనం భవిష్యత్‌కు ప్రమాదం**

విద్యా వ్యవస్థలో జరుగుతున్న అవకతవకల కారణంగా యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో భయంతో మౌనం పాటిస్తే దేశ భవిష్యత్తు చీకట్లోకి వెళ్లిపోతుందని హెచ్చరించారు. "ఇప్పుడు ప్రశ్నించకపోతే ఇంకెప్పుడూ ప్రశ్నించే అవకాశం ఉండదు" అంటూ యువతకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు.

**తటస్థ వేదికపైనే చర్చలు**

కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు తాము సిద్ధమేనని, కానీ మంత్రుల నివాసాలకు వెళ్లబోమని సీజేపీ స్పష్టం చేసింది. జంతర్‌మంతర్ సమీపంలో లేదా తటస్థ వేదికపైనే చర్చలు జరగాలని డిమాండ్ చేసింది. విద్యార్థుల సమస్యలను నిజాయితీగా పరిష్కరించాలంటే రాజకీయ హంగులు లేకుండా చర్చలు సాగాలని అభిప్రాయపడింది. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తప్పించడం ద్వారానే ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉందని నిరూపించగలదని పేర్కొంది.



# విద్యార్థులు శత్రువులా?..

**నేడు, రేపు వాళ్లే దేశ భవిష్యత్**

**మోదీ సర్కార్‌పై సోనియా ఘాటు విమర్శలు**



దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను దేశ భవిష్యత్తుగా చూడాల్సింది పోయి, దేశ శత్రువుల్లా చూస్తోందని మోదీ ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్యార్థులు బాధ్యత కోరుతున్నారని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు కోరుతున్నారని, కానీ ప్రభుత్వం వారికి సమాధానం చెప్పకుండా బలప్రయోగానికి దిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆమె ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హిందూలో వ్యాసం రాశారు.

**జూలై 20 ఘటన మర్చిపోలేం**

జూలై 20న ఢిల్లీలో జరిగిన ఘటనలను దేశం ఎప్పటికీ మర్చిపోదని సోనియా గాంధీ అన్నారు. లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గాయాలతో విద్యార్థులు రక్తసిక్తమైన దృశ్యాలు దేశ మనస్సాక్షిని కదిలించాయని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని విమర్శించారు. "ఆపండి... వీళ్లు మన కుమారులు, కుమార్తెలు" అంటూ ప్రభుత్వం వెంటనే తన వైఖరి మార్చుకోవాలని పిలుపునిచ్చారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ విద్యను కేంద్రం బలహీనపరిచిందని సోనియా గాంధీ ఆరోపించారు. పాఠశాల విద్యపై కేంద్ర బడ్జెట్ కేటాయింపులను భారీగా తగ్గించిందని, ఉన్నత విద్యకూ నిధులు కుదించిందని అన్నారు. దాదాపు లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూతపడగా, వేలాది ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. దీంతో నాణ్యమైన విద్య కోసం కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగిందని విమర్శించారు.

**ప్రధాన్‌పై నేరుగా విమర్శలు**

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన బాధ్యతను విస్మరించారని సోనియా గాంధీ ఆరోపించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) బలోపేతానికి పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలను కూడా పట్టించుకోలేదని అన్నారు. వరుసగా వెలుగుచూసిన ప్రశ్నాపత్రాల లీకేజీల తర్వాత కూడా ఆయన రాజీనామా చేయకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని మరింత పెంచిందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని సోనియా గాంధీ స్పష్టం చేశారు. ప్రశ్నించే ప్రతి గొంతును దేశద్రోహంగా ముద్ర వేయడం సమస్యలకు పరిష్కారం కాదని చెప్పారు. ప్రజల ఆవేదనను వినడం, తప్పులను సరిదిద్దడం, విద్యా వ్యవస్థపై విశ్వాసాన్ని పునరుద్ధరించడమే ప్రభుత్వ ముందున్న అసలు పరీక్ష అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ఉద్యమం కేవలం పేపర్ లీకేజీల గురించి మాత్రమే కాదని, దేశ విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటమని ఆమె అభిప్రాయపడ్డారు.




# పేపర్ లీక్‌లపై కఠిన నిర్ణయం

**10 ఏళ్ల జైలు, ? 10 కోట్ల జరిమానా**

**పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు**

**ఎన్‌టీఏలో సమూల మార్పులు**

నీట్, జేఈఈ, క్యూయెట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లో కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులకు సిద్ధమైంది. ప్రశ్నాపత్రాల లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసిన నేపథ్యంలో వచ్చే నెల రోజుల్లో ఎన్‌టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచి భవిష్యత్తులో లీకేజీలకు అవకాశం లేకుండా కొత్త వ్యవస్థను తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం భావిస్తోంది.

**47 మందిపై వేటు, లీకేజీలకు చెక్ పెట్టే చర్యలు**

ఎన్‌టీఏలో పనిచేస్తున్న కనీసం 47 మందిని తొలగించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కొందరిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోనున్నట్లు సమాచారం. వారి హోదాలపై మాత్రం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. సంస్థ పనితీరును పూర్తిగా సమీక్షించి సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ సూచనల ఆధారంగా సంస్థలో సంస్కరణలు అమలు చేయనున్నారు. ఎన్‌టీఏలో అవుట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా మార్చాలని కేంద్రం భావిస్తోంది. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేలా కొత్త విధానాలు అమలు చేయనున్నారు. లీకేజీలకు అవకాశం లేకుండా సాంకేతిక భద్రతను బలోపేతం చేయడంతో పాటు పరీక్షల నిర్వహణ ప్రక్రియ మొత్తాన్ని మరింత కట్టుదిట్టం చేయాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల నిరసనల తర్వాత కేంద్రం తీసుకుంటున్న అత్యంత కీలక చర్యల్లో ఇదొకటిగా భావిస్తున్నారు.

**కఠిన చట్టానికి మంత్రివర్గం ఆమోదం**

ప్రశ్నాపత్రాల లీకేజీలపై మరింత కఠిన చర్యలకు కేంద్ర మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం--2024లో సవరణలు చేయాలని నిర్ణయించింది. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లకు పాల్పడితే గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా నిబంధనలు తీసుకురానుంది. ప్రస్తుతం ఉన్న ఐదేళ్ల జైలు శిక్ష, రూ.1 కోటి జరిమానాను మరింత కఠినతరం చేయనున్నారు. 2017లో ఏర్పాటైన ఎన్‌టీఏ ప్రస్తుతం నీట్, జేఈఈ, క్యూయెట్ సహా 20కిపైగా జాతీయ స్థాయి పరీక్షలు నిర్వహిస్తోంది. వరుసగా వెలుగుచూసిన ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యార్థుల్లో విశ్వాసం దెబ్బతినడంతో కేంద్రం సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. పరీక్షల వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, ప్రతిభకు మాత్రమే ప్రాధాన్యం ఉండే పారదర్శక వ్యవస్థను నిర్మించడం ద్వారా విద్యార్థుల నమ్మకాన్ని తిరిగి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# అంతే సంగతులు

**జెన్‌జీతో పెట్టుకుంటే... రాజకీయంగా మూల్యం తప్పదు**

**విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటాం**

**ఢిల్లీ ఆందోళనలకు కేటీఆర్ సంఘీభావం**



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్వీ నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆయన, విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులను తీవ్రంగా ఖండించారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలని కోరారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**జెన్‌జీని తక్కువ అంచనా వేయొద్దు**

"తరం మారుతుంది... స్వరం మారుతుంది... జెన్‌జీతో పెట్టుకున్నావు జాగ్రత్త" అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేటీఆర్ హెచ్చరిక చేశారు. ఈ తరం ఈడీ, సీబీఐ, ఐటీ దాడులకు భయపడే తరం కాదని అన్నారు. నేపాల్‌లో యువత ఉద్యమం ప్రభుత్వాన్నే కుదిపేసిందని గుర్తు చేశారు. సోషల్ మీడియా శక్తితో దేశవ్యాప్తంగా యువత ఒక్కటవుతోందని పేర్కొన్నారు. యువత గొంతును అణచివేయాలని చూస్తే దానికి రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని వ్యాఖ్యానించారు.

**ప్రధాన్ రాజీనామానే పరిష్కారం**


విద్యార్థులు జవాబుదారీతనం మాత్రమే కోరుతున్నారని కేటీఆర్ అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్రం, "మేక్ ఇన్ ఇండియా"కు బదులుగా "లీక్ ఇన్ ఇండియా" ఇచ్చిందంటూ విమర్శించారు. వరుస ప్రశ్నాపత్రాల లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని చెప్పారు. ఈ సంక్షోభానికి నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

**రేవంత్‌పై కూడా విమర్శలు**

నీట్ పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ నిరసనకు దిగినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని నిలదీశారు. విద్యార్థులపై దాడులు జరుగుతున్నా మౌనం పాటించడం సరికాదన్నారు. కేంద్రంపై పోరాటానికి వెళ్లిన తమను కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

**యువతతోనే దేశ భవిష్యత్**

దేశాన్ని మార్చే శక్తి యువతలోనే ఉందని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించారు. అవసరమైతే బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ కూడా విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా వస్తారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ పోరాటంలో బీఆర్ఎస్ చివరి వరకు అండగా ఉంటుందని కేటీఆర్ ప్రకటించారు.



# ఎంతెంత దూరం..! ఆ రెండింటికి దూరం దూరం..!!

## ఇంటింటికీ టీడీపీ ప్రయాణం.. 2029 లక్ష్యానికి తొలి అడుగు

### ఇంకా చాలా ఉంది!

**1. కూటమిలో... టీడీపీ బ్రాండ్!**

ప్రభుత్వం ఎన్డీయే కూటమిదైనా, ప్రచారం మాత్రం "ఇంటింటికీ తెలుగుదేశం" పేరుతో సాగడం రాజకీయ చర్చకు దారితీసింది. ప్రభుత్వ విజయాలను పార్టీ బ్రాండ్‌తో ముడిపెట్టే వ్యూహంగా దీనిని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

**2. 2029కు ఇప్పటినుంచే పునాది**

ఈ కార్యక్రమం కేవలం రెండేళ్ల పాలన ప్రచారం కాదు. గ్రామస్థాయి పార్టీ నిర్మాణం, స్థానిక ఎన్నికల సన్నాహాలు, భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు ముందస్తు వ్యూహంగా టీడీపీ అడుగులు వేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**3. ఎమ్మెల్యేల అసలు పరీక్ష**

ప్రతి ఇంటి నుంచి వచ్చే స్పందన ద్వారా ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల సంతృప్తి, స్థానిక నాయకత్వంపై అభిప్రాయాలు నేరుగా పార్టీ అధిష్ఠానానికి చేరే అవకాశం ఉంది. ఇది అంతర్గత రాజకీయ అంచనాలకు కీలకంగా మారవచ్చు.

**4. లోకేశ్‌కు నాయకత్వ పరీక్ష**

ఈ కార్యక్రమం నారా లోకేశ్‌కు పార్టీ నిర్వహణలో కీలక పరీక్షగా భావిస్తున్నారు. ప్రభుత్వ పాలనతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో నడిపించే సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశంగా రాజకీయ వర్గాలు చూస్తున్నాయి.

**5. మిత్రపక్షాలకు దూరం పెరుగుతుందా?**

ప్రభుత్వం కూటమిదైనా ప్రచారంలో టీడీపీ మాత్రమే ముందుకు రావడం జనసేన, బీజేపీ వర్గాల్లో అసంతృప్తికి దారితీసే అవకాశాలపై చర్చ సాగుతోంది. భవిష్యత్ కూటమి సమన్వయంపై కూడా దీని ప్రభావం ఉండొచ్చనే విశ్లేషణలు ఉన్నాయి.

రాజకీయాల్లో కొన్ని నిర్ణయాలు కనిపించేది ఒకటి... వాటి వెనుక దాగి ఉండేది మరోటి. పైకి చూస్తే అది సాధారణ ప్రచార కార్యక్రమంలా అనిపిస్తుంది. కానీ లోతుగా వెళ్తే అధికారం, ఆధిపత్యం, భవిష్యత్ నాయకత్వం, ఎన్నికల వ్యూహం అన్నీ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అలాంటి చర్చకే కేంద్రబిందువైంది "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం. ప్రభుత్వం కూటమిదే... అభివృద్ధి కూటమిదే... విజయాలు కూటమివే... అయినా ప్రచారం మాత్రం ఒక్క పార్టీ పేరుతో ఎందుకు? ఇదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇది కేవలం ప్రజలకు ప్రభుత్వ పనితీరు చెప్పే యాత్రేనా? లేక 2029 ఎన్నికల చదరంగానికి తొలి ఎత్తా? మిత్రపక్షాలకు దూరం పెంచి పార్టీని దగ్గర చేసే వ్యూహమా? నారా లోకేశ్ నాయకత్వాన్ని క్షేత్రస్థాయిలో పరీక్షించే రాజకీయ ప్రయోగమా? ఎమ్మెల్యేల అసలు బలం కొలిచే అంతర్గత సర్వేనా? లేక గ్రామ స్థాయి నుంచి పార్టీని పూర్తిగా పునర్నిర్మించే మాస్టర్ ప్లానా? ఒక్క కార్యక్రమం చుట్టూ ఇన్ని ప్రశ్నలు తిరగడం సాధారణ విషయం కాదు. అందుకే ఈ నిర్ణయాన్ని చాలా మంది ప్రచార యాత్రగా కాకుండా చంద్రబాబు రాజకీయ దూరదృష్టికి అద్దం పట్టే వ్యూహాత్మక ఎత్తుగా చూస్తున్నారు. కనిపించేది ఇంటింటికీ వెళ్లే అడుగులు మాత్రమే... వినిపించేది మాత్రం 2029 ఎన్నికల శబ్దమనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

### ప్రచారమా... రాజకీయ పునర్నిర్మాణమా?

రాజకీయాల్లో చదరంగపు ఎత్తులు, పైఎత్తులు మాత్రమే ఇక ఫలితం ఇవ్వవు. ప్రజల మనస్తత్వాన్ని అర్థం చేసుకునే నాయకత్వమే విజయాన్ని నిర్ణయిస్తోంది. ఒక పార్టీ చేపట్టే కార్యక్రమం బయటకు కనిపించేది ఒకటైతే, దాని వెనుక దాగి ఉండే రాజకీయ లక్ష్యం మరోటి కావచ్చు. ప్రచార యాత్రలా కనిపించే కార్యక్రమం కూడా భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేయగలదు. అలాంటి కోణంలోనే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ చేపట్టబోతున్న "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. రెండేళ్ల పాలన పూర్తయిన తర్వాత ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే అధికారిక లక్ష్యంగా ప్రకటించినా, దీనిని అంత తేలికగా చూడడం లేదు. పార్టీ నిర్మాణం, కేడర్ చైతన్యం, స్థానిక ఎన్నికల సన్నాహాలు, ఎమ్మెల్యేల పనితీరు, నాయకత్వ బలోపేతం, 2029 ఎన్నికల దిశగా వ్యూహ రచన వంటి అనేక కోణాలు ఇందులో దాగి ఉన్నాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### కూటమి ప్రభుత్వం... ప్రచారం మాత్రం టీడీపీదే

2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినది కేవలం తెలుగుదేశం పార్టీ కాదు. జనసేన, బీజేపీతో కలిసి ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం. ప్రజలు కూటమిపై విశ్వాసం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించారు. అలాంటి పరిస్థితిలో ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమానికి "ఇంటింటికీ కూటమి" అనే పేరు కాకుండా "ఇంటింటికీ తెలుగుదేశం" అని పేరు పెట్టడం రాజకీయంగా ఆసక్తికర అంశంగా మారింది. ఇది కేవలం పేరు మార్పు కాదని చాలామంది భావిస్తున్నారు. భవిష్యత్తులో పార్టీని స్వతంత్ర రాజకీయ శక్తిగా నిలబెట్టే ప్రయత్నానికి ఇది సంకేతమా అనే చర్చ కూడా మొదలైంది. ప్రభుత్వ విజయాల ప్రచారాన్ని పార్టీ పేరుతో ముడిపెట్టడం ద్వారా రాజకీయ క్రెడిట్ పూర్తిగా టీడీపీ ఖాతాలోకి వెళ్లేలా వ్యూహం రచించిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారంలో ఉన్న పార్టీలు తరచూ చేసే పొరపాటు ఒకటే. ప్రభుత్వం బలంగా ఉంటే పార్టీ కూడా బలంగానే ఉంటుందని భావించడం. కానీ చరిత్ర మాత్రం వేరే పాఠం చెబుతోంది. ప్రజలతో నిరంతర సంబంధం కోల్పోయిన పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ క్రమంగా బలహీనపడిన ఉదాహరణలు చాలానే ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో వాలంటీర్ వ్యవస్థపై అధిక ఆధారపడటం వల్ల స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని కోల్పోయారనే విమర్శలు వచ్చాయి. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కన్నా వాలంటీర్‌ను సంప్రదించే పరిస్థితి ఏర్పడిందని అప్పట్లో ప్రతిపక్షాలు ఆరోపించాయి. అలాంటి పరిస్థితి తమకు రాకూడదనే ఆలోచనతోనే చంద్రబాబు పార్టీ కేడర్‌ను మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

### ఎమ్మెల్యేల పనితీరుకు ప్రత్యక్ష పరీక్ష

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు గ్రామస్థాయిలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడం ప్రతి రాజకీయ పార్టీకి అత్యంత అవసరం. ఏ గ్రామంలో పార్టీ బలంగా ఉంది? ఎక్కడ బలహీనంగా ఉంది? ఏ నాయకుడిపై అసంతృప్తి ఉంది? ఎవరు ప్రజల్లో అందుబాటులో ఉన్నారు? ఎవరు దూరమయ్యారు? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం కార్యాలయంలో కూర్చొని దొరకదు. ఇంటింటికీ వెళ్లే కార్యకర్త ప్రజల అభిప్రాయాన్ని నేరుగా సేకరిస్తాడు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూనే స్థానిక సమస్యలు తెలుసుకుంటాడు. గ్రామ స్థాయిలో పార్టీపై ఉన్న స్పందనను గమనిస్తాడు. ఆ సమాచారం చివరకు పార్టీ అధిష్ఠానానికి చేరుతుంది. అందుకే ఈ కార్యక్రమాన్ని రాజకీయ సర్వేగా కూడా పలువురు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరుపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొందరిపై అహంకార ధోరణి ఆరోపణలు ఉన్నాయి. మరికొందరిపై ప్రజలకు అందుబాటులో లేరనే విమర్శలు ఉన్నాయి. ఇంకొంతమందిపై వర్గపోరు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అంశాలు సాధారణంగా నాయకుల వరకు చేరే సమయానికి మారిపోతాయి. కానీ ఇంటింటికీ కార్యక్రమంలో ప్రజల స్పందన నేరుగా నమోదు అయితే నిజమైన పరిస్థితి బయటపడే అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో టికెట్ ఇవ్వాలా వద్దా, ఇన్‌చార్జిని కొనసాగించాలా మార్చాలా అనే నిర్ణయాలకు కూడా ఈ సమాచారం ఉపయోగపడే అవకాశముంది.

### చంద్రబాబు వ్యూహం... లోకేశ్ పరీక్ష

ఈ కార్యక్రమంలో మరో ముఖ్యమైన కోణం నారా లోకేశ్ నాయకత్వం. కార్యక్రమాన్ని ఆయన నేతృత్వంలో నిర్వహించడం యాదృచ్ఛిక నిర్ణయం కాదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం నిర్వహణతో పాటు పార్టీ నిర్వహణలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం లోకేశ్‌కు లభించింది. పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడం, ప్రజల అభిప్రాయాన్ని అర్థం చేసుకోవడం, నాయకత్వాన్ని బలోపేతం చేయడం, భవిష్యత్తు రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించే సామర్థ్యాన్ని చూపించడం వంటి అంశాల్లో ఈ కార్యక్రమం కీలక పరీక్షగా మారే అవకాశముంది. లోకేశ్ రాజకీయ ప్రస్థానంలో ఇది మరో మైలురాయిగా నిలవవచ్చునే అంచనాలు ఉన్నాయి. ప్రభుత్వం కూటమిదైతే ప్రచారం కూడా కూటమి పేరుతోనే జరగాలనే అభిప్రాయం జనసేన, బీజేపీ శ్రేణుల్లో వినిపిస్తున్నట్టు రాజకీయ చర్చ సాగుతోంది. అభివృద్ధిలో తమకూ భాగస్వామ్యం ఉన్నప్పుడు ప్రచారంలో ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నలు మిత్రపక్షాల్లో ఉత్పన్నమవుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇది ఇప్పటివరకు బహిరంగ వివాదంగా మారకపోయినా లోలోపల అసంతృప్తి పెరుగుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రజల దృష్టిలో ప్రభుత్వం అంటే కూటమి. కానీ ప్రచారంలో మాత్రం ఒకే పార్టీ కనిపిస్తే పాలనలోని క్రెడిట్ కూడా అదే పార్టీకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఇదే మిత్రపక్షాల ఆందోళనకు కారణమవుతోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

గ్రామాల్లో క్రియాశీలంగా లేని పార్టీ శ్రేణులు మళ్లీ చైతన్యం పొందడం ఈ కార్యక్రమం వల్ల కలిగే ప్రధాన లాభంగా భావిస్తున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుంది. ప్రజలతో అనుబంధం బలపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఇది కీలక బలంగా మారే అవకాశం ఉంది. ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని పునఃసమీక్షించుకోవడానికి కూడా ఇదొక అవకాశం. కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, బలహీన ప్రాంతాల్లో పార్టీని పునర్వ్యవస్థీకరించడం, స్థానిక సమస్యలను రాజకీయ అజెండాగా మలచడం వంటి ప్రయోజనాలు కూడా లభించవచ్చు. ప్రతి రాజకీయ వ్యూహానికి లాభాలతో పాటు ప్రమాదాలు కూడా ఉంటాయి. మిత్రపక్షాల అసంతృప్తి పెరిగితే కూటమి సమన్వయంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. భాగస్వామ్య ప్రభుత్వంలో భాగస్వామ్య భావన దెబ్బతింటే భవిష్యత్తులో రాజకీయ సంబంధాలపై ప్రభావం చూపవచ్చు. ప్రజల అభిప్రాయం కూడా ఆశించిన స్థాయిలో రాకపోతే అది పార్టీకి హెచ్చరికగా మారవచ్చు. ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎక్కువగా బయటపడితే నాయకత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి రావచ్చు. అందుకే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందా లేదా అనేది కేవలం ప్రచారంపై ఆధారపడదు. ప్రజల స్పందనపై ఆధారపడి ఉంటుంది.

**స్థానిక ఎన్నికల లక్ష్యం స్పష్టమే**

మొత్తం మీద చూస్తే "ఇంటింటికీ తెలుగుదేశం" కేవలం ప్రభుత్వ విజయాలను చెప్పే ప్రచార కార్యక్రమంగా మాత్రమే కనిపించడం లేదు. ఇది పార్టీ బలాన్ని కొలిచే రాజకీయ కొలమానం. స్థానిక ఎన్నికలకు ముందస్తు సన్నాహకం. ఎమ్మెల్యేల పనితీరుపై అంతర్గత సమీక్ష. నారా లోకేశ్ నాయకత్వానికి కీలక పరీక్ష. చంద్రబాబు దీర్ఘకాల రాజకీయ వ్యూహానికి ప్రతిబింబం. ఇదే సమయంలో కూటమిలో టీడీపీ ఆధిపత్యాన్ని స్పష్టంగా చాటే ప్రయత్నంగా కూడా దీన్ని కొందరు విశ్లేషిస్తున్నారు. భవిష్యత్తులో రాజకీయ పరిస్థితులు ఎలా మారినా పార్టీ స్వతంత్ర బలం కోల్పోకుండా ఉండాలనే దీర్ఘకాల లక్ష్యానికి ఇది పునాది కావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చివరికి ఈ కార్యక్రమం ఎంతవరకు ఫలిస్తుంది? ప్రజల్లో ఎంత ప్రభావం చూపుతుంది? మిత్రపక్షాల అసంతృప్తి ఏ స్థాయికి చేరుతుంది? స్థానిక ఎన్నికల్లో ఇది ఎంత మేర రాజకీయ లాభం అందిస్తుంది? 2029 ఎన్నికల దిశగా నిజంగానే ఇది తొలి వ్యూహాత్మక అడుగుగా నిలుస్తుందా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పేది ప్రజలే. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. "ఇంటింటికీ తెలుగుదేశం" అనేది కేవలం ఇంటింటికీ వెళ్లే ప్రచార యాత్ర కాదు. పార్టీ భవిష్యత్తు, నాయకత్వ భవిష్యత్తు, రాజకీయ భవిష్యత్తును ఒకేసారి పరీక్షించే భారీ రాజకీయ ప్రయోగంగా మారబోతోంది.

**2029 దిశగా తొలి వ్యూహాత్మక అడుగు**

### గడప గడపకు వైఎస్సార్‌సీపీ... ఇంటింటికీ తెలుగుదేశం

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని తరచూ వినిపించే మాట. ఈ కోణంలో చూస్తే భవిష్యత్తులో పరిస్థితులు మారితే టీడీపీ ఒంటరిగా ఎన్నికలను ఎదుర్కొనే పరిస్థితి కూడా రావచ్చు. అలాంటి సందర్భంలో పార్టీ బలంగా ఉండాలంటే ఇప్పటి నుంచే గ్రామ స్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాల్సిందే. అందుకే కూటమి కంటే పార్టీకి ప్రాధాన్యం ఇచ్చే వ్యూహంగా ఈ కార్యక్రమాన్ని చాలామంది విశ్లేషిస్తున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ తీవ్రంగా విమర్శించిన కార్యక్రమాల్లో "గడప గడపకు వైఎస్సార్‌సీపీ" కూడా ఒకటి. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించే కార్యక్రమాన్ని అప్పట్లో వైఎస్సార్‌సీపీ నిర్వహించింది. ఇప్పుడు అదే తరహాలో టీడీపీ కూడా ప్రజల్లోకి వెళ్తోంది. పార్టీలు మారాయి. పేర్లు మారాయి. కానీ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని పెంచుకోవాలనే రాజకీయ వ్యూహం మాత్రం అలాగే కొనసాగుతోందని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం ఒంటరి పార్టీది. ఇప్పుడు మాత్రం కూటమి ప్రభుత్వం. ఇదే ప్రధాన తేడాగా కనిపిస్తోంది.

# కోహ్లీ వివాదంపై ట్రావిస్ హెడ్ క్లారిటీ

## కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సిందే

ఐపీఎల్ 2026లో విరాట్ కోహ్లీ--ట్రావిస్ హెడ్ హ్యాండ్‌షేక్ వివాదంపై తొలిసారి స్పందించిన ట్రావిస్ హెడ్, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. "సరిచేసుకోవాల్సిందేమీ లేదు. పోటీలో ఇలాంటి సంఘటనలు సహజమే" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వివాదం తర్వాత సోషల్ మీడియాలో తన భార్య జెస్సికా డేవీస్ తీవ్ర ట్రోలింగ్, దూషణలు ఎదుర్కొన్న విషయాన్ని హెడ్ గుర్తుచేశారు. అయితే ఆమె పరిస్థితిని ఎంతో ధైర్యంగా ఎదుర్కొందని, ఇలాంటి ఘటనల ప్రభావం కుటుంబ సభ్యులపై ఎక్కువగా ఉంటుందని చెప్పారు. దీంతో కోహ్లీ--హెడ్ వివాదానికి హెడ్ తనవైపు నుంచి ముగింపు పలికినట్లైంది.







2026 ఆసియా క్రీడల క్రికెట్ షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 17 నుంచి మహిళల, 24 నుంచి పురుషుల టీ20 పోటీలు జపాన్‌లో జరగనున్నాయి. అన్ని మ్యాచ్‌లకు పూర్తి అంతర్జాతీయ హోదా ఉంటుంది. 2023లో స్వర్ణ పతకాలు గెలిచిన భారత్ పురుషులు, మహిళల జట్లు ఈసారి కూడా డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగుతున్నాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయి. దీంతో భారత్--పాకిస్థాన్ మ్యాచ్ లీగ్ లేదా క్వార్టర్ ఫైనల్లో జరగదు. రెండు జట్లు సెమీఫైనల్ లేదా ఫైనల్‌కు చేరితే మాత్రమే ముఖాముఖి తలపడే అవకాశం ఉంది. పురుషుల జట్టుకు శ్రేయస్ అయ్యర్, మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.

# ఆసియా క్రీడల ఈక్వేషన్

## ఇండియా–పాక్ మ్యాచ్ సాధ్యమేనా?

## ఆ యాంగిల్‌లో తప్పదంటున్న ఎక్స్‌పర్ట్స్



# ధోనీ రికార్డును బద్దలు కొట్టిన శ్రేయస్ అయ్యర్

జింబాబ్వేపై తొలి టీ20లో విజయంతో శ్రేయస్ అయ్యర్ అరుదైన రికార్డు తన పేరిట నమోదు చేసుకున్నాడు. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా తొలి ఎనిమిది మ్యాచ్‌ల్లో వరుసగా టాస్ గెలిచిన తొలి ఆటగాడిగా నిలిచాడు. దీంతో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న వరుసగా ఏడు టాస్ విజయాల రికార్డును అధిగమించాడు. హరారేలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 18 బంతుల్లో అర్ధశతకంతో చెలరేగగా, శ్రేయస్ అయ్యర్ అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో కెప్టెన్‌గా అయ్యర్ తొలి విజయంతో పాటు ధోనీ రికార్డును అధిగమించడం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# రణబలి రిలీజ్‌కు బ్రేక్..?

దసరా–దీపావళిపై ఫోకస్

విజయ్ దేవరకొండ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'రణబలి' విడుదల తేదీపై సందిగ్ధత నెలకొంది. గతంలో ప్రకటించినట్లుగా సెప్టెంబర్ 11న సినిమా విడుదలయ్యే అవకాశాలు తగ్గినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం చిత్రబృందం దసరా లేదా దీపావళి సందర్భంగా సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ చిరంజీవి 'విశ్వంభర' దసరా రేసులో లేకపోతే అక్టోబర్ 16, లేదంటే నవంబర్ 6 (దీపావళి) విడుదల తేదీగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. 1854–1878 మధ్య బ్రిటిష్ పాలనలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. సంగీతాన్ని అజయ్–అతుల్ అందిస్తున్నారు.




# 'మంగళవారం 2' ఫిక్స్


## థ్రిల్లింగ్‌గా సీక్వెల్

దర్శకుడు అజయ్ భూపతి తన హిట్ చిత్రం 'మంగళవారం'కు సీక్వెల్ ఉంటుందని అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం 'శ్రీనివాస మంగాపురం' విడుదల పనుల్లో బిజీగా ఉన్న ఆయన, సినిమా విడుదల తర్వాత 'మంగళవారం 2' స్క్రిప్ట్‌పై పూర్తిగా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఈసారి కథలో సూపర్ నేచురల్ అంశాలకు ప్రాధాన్యం ఉంటుందని, తొలి భాగానికి భిన్నంగా మరింత ఉత్కంఠభరితంగా సినిమా రూపొందిస్తామని అజయ్ భూపతి వెల్లడించారు. మరోవైపు, ఈ కథను కొరటాల శివకు వినిపించగా ఆయన నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ప్రేమకు ఫాంటసీ టచ్

## ఆకట్టుకున్న 'చెన్నై లవ్ స్టోరీ'


కిరణ్ అబ్బవరం, శ్రీగౌరీ ప్రియ జంటగా నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేమ, భావోద్వేగాలు, ఫాంటసీని కలిపిన విభిన్న కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పెళ్లి మండపంలో మోసపోయిన యువతి జీవితంలోకి హీరో రావడంతో మొదలయ్యే ప్రేమకథ, ఊహించని మలుపులతో సాగుతుంది. ఇంటర్వెల్ ట్విస్ట్‌తో ఆసక్తి పెంచి, క్లైమాక్స్‌లో భావోద్వేగాలతో హత్తుకుంటుంది. కిరణ్ అబ్బవరం అమాయకమైన నటన, శ్రీగౌరీ ప్రియ హుందా అభినయం సినిమాకు ప్రధాన బలం. మణిశర్మ సంగీతం, ముఖ్యంగా 'గుర్తుందా', 'వదలనే' పాటలు ఆకట్టుకుంటాయి. చెన్నై నేపథ్యాన్ని అందంగా చూపించిన ఛాయాగ్రహణం కూడా ప్రత్యేక ఆకర్షణ. ప్రేమకథల్లో కొత్తదనం కోరుకునే వారికి 'చెన్నై లవ్ స్టోరీ' మంచి ఎంపికగా చెప్పొచ్చు.




# అమెరికాలో రామాయణం

## రణ్‌బీర్‌పై యశ్ ప్రశంసలు

దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' ప్రచారం అంతర్జాతీయ స్థాయికి చేరింది. అమెరికాలో జరుగుతున్న శాన్ డియాగో కామిక్–కాన్ 2026లో రణ్‌బీర్ కపూర్, యశ్, నితీశ్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొని సినిమాను ప్రమోట్ చేశారు. ఈ సందర్భంగా రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ అద్భుతంగా నటించారని, ఆ పాత్ర కోసం ఆయన ఎంతో కష్టపడ్డారని యశ్ ప్రశంసించారు. మరోవైపు, నేడు విడుదల కావాల్సిన ట్రైలర్‌ను వాయిదా వేసినట్లు చిత్రబృందం తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని, కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది.






# డబ్బింగ్ సినిమానే

## 'విశ్వనాథ్ అండ్ సన్స్'పై క్లారిటీ

సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' గురించి ఉన్న సందేహాలకు దర్శకుడు తెరదించారు. ఇది తెలుగు--తమిళ ద్విభాషా చిత్రం కాదని, పూర్తిగా తమిళంలో తెరకెక్కించిన సినిమాను తెలుగులో డబ్ చేసి విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రంలో మమితా బైజు కథానాయికగా నటిస్తోంది. కుటుంబ భావోద్వేగాలు, కమర్షియల్ అంశాల కలయికతో రూపొందిన ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి.




# ఓటీటీపై 'జన నాయకుడు' ఆశలు

దళపతి విజయ్ చివరి చిత్రం 'జన నాయకుడు' (జననాయగన్) బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ నమోదు చేయలేకపోయింది. విజయ్ నటన, యాక్షన్ సన్నివేశాలకు ప్రశంసలు లభించినప్పటికీ, కథనం నెమ్మదిగా సాగిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఓటీటీ హక్కులపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. తొలుత అమెజాన్ ప్రైమ్ వీడియోతో రూ.110 కోట్ల ఒప్పందం జరిగే అవకాశముందని ప్రచారం జరిగినా, అది కుదరలేదని సమాచారం. అనంతరం జీ5 సుమారు రూ.50 కోట్లకు డిజిటల్ హక్కులు దక్కించుకున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన లేకపోయినా, ఆగస్టు 21 నుంచి జీ5లో స్ట్రీమింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.




This newspaper is Owned and Published by **KANTIPUDI RAVENDRA** from H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE KPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072. Editor: **KANTIPUDI RAVENDRA**, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-22/1, ROAD NO. 14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500076. PRGI REGD No.: TGTEL/26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.com. Corporate Office: HIG 79, VNR RESIDANCY ,VENKATARAMANA COLONY, KUKATPALLY ,HYDERABAD, 500085